నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
కరీంనగర్
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబాపూలే

యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్

నవతెలంగాణ - కరీంనగర్


నివాళ్లర్పిస్తున్న శ్రీధర్

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిబా పూలే అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు మల్కల కుమార్ అధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ.. సామాజిక విప్లవకారుడు, చీకటి నుంచి వెలుగుకు దారిచూపిన మహానుభావుడు, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిబాపూలే అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పౌరులందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కేఎఫ్ జావీద్, జిల్లా ఉపాధ్యక్షులు ఎగదండి బబిత, జిల్లా కోశాధికారి బొడ్డుపల్లి రాజమౌళి, జిల్లా కమిటీ కార్యదర్శి కోమటి కళ్యాణీ, తదితరులు పాల్గొన్నారు.

అర్ధరాత్రి.. సరిహద్దులు దాటిస్తూ..

- లారీలు, ఆటోల్లో పెద్దఎత్తున తరలుతున్న పేదల బియ్యం
- పట్టుబడిన కేసుల్లో విస్తుపోయేలా అక్రమాలు
- రేషన్ దుకాణాల నుంచే పెద్దఎత్తున బియ్యం పక్కదారి
- సీఎంఆర్ లెక్క చూపేందుకు కొన్ని మిల్లులు తీసుకుంటే...
- కిలో పది, పదిహేనుకు కొని.. ఇతర రాష్ట్రాలకు రూ.45చొప్పున విక్రయం
- యాసంగి ధాన్యం వచ్చేలోపు మిల్లుల లెక్కతేల్చకపోతే.. కొనసాగనున్న అక్రమాలు
- పట్టుబడుతున్న కేసుల్లో హుజూరాబాద్‌లోనే ఎక్కువ..

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదలకు అందాల్సిన పీడీఎస్ బియ్యం రేషన్ దుకాణాల నుంచే నేరుగా మిల్లులకు పక్కదారి పడుతోంది. ప్రతియేటా వానాకాలం, యాసంగి సీజన్‌లలో లెక్కలు చూపించేందుకు కొందరు మిల్లులు తక్కువ ధరకు రేషన్ దుకాణాల నుంచే కొనుగోలు చేస్తుండగా.. మరికొందరు మిల్లులో మరాడించిన పీడీఎస్ రైస్‌ను పక్క రాష్ట్రాలకు తరలిస్తున్నారు. ఈ దందా మొత్తంలో పెద్దగా పెట్టుబడి లేకుండా ప్రభుత్వం ఇచ్చే ధాన్యాన్నే మరాడిస్తూ అక్రమాలకు తెరలేపుతున్న కొందరు మిల్లర్లు రూ.కోట్లు గడిస్తున్నారు. అందుకు 25కిలోల చొప్పున వివిధ రంగులు, ఇతర పేర్లతో కూడిన బస్తాల్లో నింపి అర్ధరాత్రుల్లో జిల్లా సరిహద్దులు దాటిస్తున్నారు. ఇటీవల సివిల్ సప్లయి, టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకుంటున్న కేసుల్లో ఈ దందాలే ఎక్కువగా వెలుగుజూస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో గోదాముల నుంచి రేషన్ దుకాణాలకు వెళ్లాల్సిన లారీలనే మాయం చేస్తున్న ఘటనలూ వెలుగుజూసిన విషయం తెలిసిందే.

ప్రతి సీజన్‌లో ప్రభుత్వం రైతుల నుంచి సేకరిస్తున్న ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ ద్వారా సీఎంఆర్ కోసం మిల్లులకు కేటాయిస్తున్న విషయం తెలిసిందే. మిల్లులు ధాన్యాన్ని మర ఆడించగా వచ్చిన బియ్యాన్ని తిరిగి పౌరసరఫరాల శాఖ అధికారుల పర్యవేక్షణలో ఎఫ్‌సీఐకి అప్పగించాల్సి ఉంటుంది. అయితే ఇందుకు ప్రభుత్వం నుంచి మిల్లింగ్‌చార్జీలు తీసుకోవాల్సిన మిల్లులు మాత్రం ఫ్రీగా సర్కారే మరాడించేందుకు ఇస్తున్న ధాన్యాన్ని మరాడించి పక్కదారి పట్టిస్తున్నాయి. అందుకు ఏడాదిలో వానాకాలం, యాసంగి సీజన్‌లే కలిసొస్తున్నాయి. ఓ సీజన్‌లో ప్రభుత్వం ఇచ్చే ధాన్యాన్ని కొందరు మిల్లర్లు పక్కదారి పట్టిస్తూ.. మరో సీజన్ ధాన్యాన్ని పాత లెక్కల్లోనే ఎఫ్‌సీఐకి అప్పగిస్తూ వస్తున్నారు. ఇలా సుమారు ఐదేండ్లుగా ఈ దందా పెరుగుతూ వచ్చింది. గడువులోపు సీఎంఆర్ కోసం అధికారులు ఒత్తిడి చేసినప్పుడల్లా పేదలకు పంపిణీ చేస్తున్న పీడీఎస్ రైస్‌నే అడ్డదారుల్లో సేకరించి లెక్కలు చూపుతూ వస్తున్నారు. ఇందుకు పలు దారులు ఎంచుకున్నారు. మొదట్లో ప్రజలకు తీసుకున్న బియ్యాన్నే కొందరు ఆటోల్లో కిలోకు రూ.పది చొప్పున కొనుగోలు చేసి పెద్దమొత్తంలో మిల్లులకు రూ.15చొప్పున విక్రయిస్తూ వచ్చారు. ఈ ప్రక్రియలో జాప్యం ఉంటుండంతో ఏకంగా రేషన్ దుకాణాలతోనే డీల్ కుదుర్చుకుంటున్నారు. ఇందుకు బియ్యం కోసం వచ్చే జనం ఓటీపీలు, వేలిముద్రలు తీసుకుంటూ నేరుగా సదరు దుకాణాల నుంచి కిలోకు రూ.10చొప్పున డీలర్లే చెల్లిస్తున్నారు. ఇలా నెలలో పక్షం రోజులు దాటక ఒక్కో దుకాణం నుంచి సుమారు 50 నుంచి వంద క్వింటాళ్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించుకుంటున్నారు. కొందరు ఏకంగా రేషన్ దుకాణాలకు వచ్చే గోదాముల నుంచే లారీలు మాయం చేస్తున్న ఘటనలూ ఉన్నాయంటే ఈ దందా ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. ప్రభుత్వం ఇచ్చే ధాన్యాన్ని అధిక ధరలకు ఇతర రాష్ట్రాలకు అమ్మడం, లేదంటే మర ఆడించిన తరువాత బియ్యాన్ని తరలించడం ఒకెత్తయితే ఆ బియ్యానికి లెక్కలు చూపేందుకు పీడీఎస్ రైస్‌ను సేకరించడం మరోఎత్తవుతోంది. ఈ దందాలో అటు రేషన్‌దుకాణదారులు, మిల్లర్లు అక్రమంగా సంపాదిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. ఈ దందాకు తెరదించేందుకు ప్రభుత్వం ఇటీవల మిల్లులో మిగిలిపోయిన ధాన్యం నిల్వలను వేలం వేసేందుకు నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం జరిగి నెల అవుతున్నా.. ఇప్పటికీ అమలు కావడం లేదు. పైగా మిల్లులో ఉన్న రెండు సీజన్ల ధాన్యాన్ని ఒకేసారి వేలం వేస్తే తప్ప పూర్తిస్థాయిలో సీఎంఆర్ పక్కదారి పడే అవకాశాలకు అడ్డుకట్ట వేసే వీలవుతుందనేది సంబంధిత శాఖ నుంచి అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఏదేమైనా పేదల బియ్యాన్ని అర్ధరాత్రుల్లో పక్కదారి పట్టిస్తూ అక్రమార్జన పొందుతున్న మిల్లులపై కేసులు, యజమానుల రిమాండ్‌తో ఈ దందా ఆగే పరిస్థితి ఉండదనే చెప్పొచ్చు.


దుర్శేడ్‌లోని వెంకటేశ్వర మిల్లులో పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్న పోలీసులు, సివిల్‌సప్లయి అధికారులు

అర్ధరాత్రుల్లో పట్టుపబడిన కేసుల్లో కొన్ని...

ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసే రేషన్ బియ్యాన్ని అక్రమంగా అధిక ధరకు విక్రయించేందుకు దుర్శేడ్‌లోని శ్రీవెంకటేశ్వర రైస్ మిల్లుకి తరలిస్తుండగా 810బస్తాల్లో ఉన్న 504క్వింటాళ్ల మొతాన్ని పోలీసులు రెండు రోజుల క్రితం అర్ధరాత్రి పట్టుకున్నారు. ఈ కేసులో కరీంనగర్ గోపాల్ పూర్ కి చెందిన రేషన్ డీలర్ అంజయ్యను, రైస్ మిల్లు యజమాని సంతోష్ రెడ్డి , తరలించేందుకు ఉపయోగించిన ట్రాలీ డ్రైవర్ మధులపై కేసులు నమోదు చేసిన కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్‌ప్రదీప్‌కుమార్ నిందితులను కోర్టులో హాజరుపరిచారు. ఈ మేరకు కేసు పూర్వాపరాలు పరిశీలించిన మేజిస్ట్రేట్ నిందితులకు 14రోజుల రిమాండ్ విధించారు.

హుజూరాబాద్‌లోని పరకాల క్రాసింగ్ వద్ద హనుమకొండ జిల్లా పరకాల నుంచి గుజరాత్ వెళ్తున్న 350 క్వింటాళ్ల బియ్యం లోడుతో వెళ్తున్న లారీని ఈనెల 9న అర్ధరాత్రి పోలీసులు పట్టుకున్నారు. పరకాలలోని ఓ మిల్లులో 1347 బస్తాలు (ఒక్కోటి 26కిలోలు) మొత్తంగా 350 క్వింటాళ్ల బియ్యాన్ని లారీలో లోడ్ చేసి అక్కడి నుంచి కరీంనగర్ మీదుగా మహారాష్ట్ర వయా గుజరాత్‌కు తరలిస్తున్నారు. అయితే ఈ బియ్యానికి సంబంధించి స్థానిక పౌరసరఫరాల శాఖ అధికారులు నమూనాలు సేకరించి ప్రయోగశాలకు పంపించిన తరువాత వచ్చే నివేదిక ఆధారంగానే వివరాలు చెబుతామని తొలుత సంబంధిత అధికారులు చెప్పారు. ఈ క్రమంలో స్టేషన్‌లో ఉండాల్సిన లారీ మళ్లీ మాయం కావడం , విషయం బయటకుపొక్కడంతో కొద్ది సేపటికే మళ్లీ పత్యక్షం కావడం పలు అనుమానాలకు తావిస్తోంది.


మంథనిలో ఆటోలో పట్టుబడ్డ పీడీఎస్ రైస్

మంథనిలో ఉగాది నాడు పట్టుబడిన 28 క్వింటాళ్ల రేషన్ బియ్యంపై సివిల్‌సప్లయి అధికారులు ఆరా తీస్తున్నారు. అయితే ఆ బియ్యం మంథని పట్టణంలోని రేషన్‌దు కాణాలకు చెందినవనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయినప్పటికీ కొన్ని నెలలుగా ఇక్కడి నుంచి కూడా రేషన్ దుకాణాల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి చెన్నూర్ మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారనేది బహిరంగ రహస్యమేకావడం గమనార్హం.

డంపు యార్డును పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు


డంపింగ్ యార్డ్ ను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ - భగత్‌నగర్

వేసవి కాలం ఎండల తీవ్రతతో కరీంనగర్ నగర శివారులోని డంప్ యార్డులో మంటలు చెలరేగి విపరీతమైన పొగతో పరిసర ప్రాంతాలలో ప్రజలు, రాజీవ్ రహదారిలో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులపై స్పందించిన రాష్ట్ర రోడ్డు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు పీసీసీ కార్యదర్శి వైద్యుల అంజన్ కుమార్, మాజీ కార్పొరేటర్లు ఆకారపు భాస్కర్‌రెడ్డి, మాచర్ల ప్రసాద్, నడిపెల్లిఅశోక్ రావు, మల్లికార్జున రాజేందర్, కట్ల సతీష్ గురువారం డంపు యార్డును పరిశీలించారు. మంటలు చెలరేగడం వలన కలుగుతున్న ఇబ్బందులకు గల కారణాలను పరిశీలించిన నాయకులు సమస్య తీవ్రతను మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లినట్టు చెప్పారు. వెంటనే జిల్లా కలెక్టర్‌తో ఫోన్‌లో సమస్య పరిష్కారం విశ్లేషణ జరిపి చర్యలు చేపట్టాలని, మంటలు విస్తరించకుండా, వస్తున్న పొగ వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారని నాయకులు తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 15 సంవత్సరాలుగా స్థానిక ఎమ్మెల్యే, గత పదేండ్లుగా ఎంపీలు నిర్లక్ష్యంతోనే ఈ సమస్య ఏర్పడిందన్నారు. స్మార్ట్ సిటీ నిధులు తీసుకువచ్చామని గొప్పలు చెప్పుకొని వేసిన రోడ్లను తవ్వి మళ్లీ వేయడం, చౌరస్తాల వద్దపాత ఐలాండ్‌లు తీసేసి కొత్తవి నిర్మించడం, తీసిన చోటే కొత్తగా రంగురంగుల వీధి దీపాలు అమర్చడం తప్ప ప్రజల జీవన అభివృద్ధిలో ఏమైనా మార్పు తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. ప్రజా సంక్షేమంపై చిత్తశుద్ధి చూపని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశాయన్నారు. సంవత్సరం క్రితం బయో మైనింగ్ టెండర్ నిర్వహించినప్పటికీ ఎందుకు ఆ పనులు చేపట్టలేదని ప్రశ్నించారు. వారివెంట కాంగ్రెస్ నాయకులు గంగుల దిలీప్, రేకొండ సందీప్, రోల సతీష్, కొండ హరీష్, కట్కం కృష్ణ, కంకణాల అనిల్ కుమార్, గోపి, అరుణ్ పాల్గొన్నారు.

వ్యాన్, బైక్ ఢీకొని ఒకరి మృతి

నవతెలంగాణ - గంగాధర



గంగాధర మండలం కురిక్యాల గ్రామ శివారులో వ్యాన్, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానిక ఎస్సై కిరణ్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గంగాధర మండలం కురిక్యాల గ్రామ ప్రధాన రహదారి మలుపు వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. కరీంనగర్ వైపు నుండి మధ్యప్రదేశ్‌కు వెళ్తున్న సీజీ 04 ఎన్ఎక్స్ 4779 నెంబర్ గల డీసీఎం వ్యాన్ గంగాధర వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న గ్లామర్ బైక్ టిఎస్ 07 ఈఎల్ 6907 నెంబర్‌గల ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న నాయిని బచ్చి రాములు (40) అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. ఆస్పత్రికి తరలిస్తుంగా మార్గంమధ్యలో మృతిచెందాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన రాములు ప్రస్తుతం కొత్తపల్లిలో నివాసం ఉంటూ మైత్రీ రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు. బంధువులు చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు.

దేశాన్ని మతతత్వ శక్తుల నుంచి కాపాడుకోవాలి

రాజ్యాంగ పరిరక్షణ కోసం సెక్యులర్ వాదులకు ఓటెయ్యాలి

సాలెహ్ నగర్ ఈద్గాలో పెద్ద ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ ఈదుల్ ఫితర్ సందేశం



నవతెలంగాణ - భగత్‌నగర్

జీవన గమనాన్ని నేర్పేదే రమజాన్ మాసం అని కరీంనగర్ ఈద్గా పెద్ద గురువు, ప్రముఖ ఇస్లామీయ ధార్మిక పండితుడు ముఫ్తి మహమ్మద్ ఘియాస్ మొహియుద్దీన్ అన్నారు. గురువారం నగరంలోని రేకుర్తి సాలెహ్ నగర్ ఈద్గాలో ఈద్-ఉల్-ఫితర్ సందేశాన్ని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ప్రమాదంలో ఉందని, దేశాన్ని రక్షించుకునేందుకు సెక్యులర్ వాదులకు ఓటేయాలని, మతతత్వ శక్తుల నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని వివరించారు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వమే ఈ దేశ ఔన్నత్యం అని అన్నారు. ప్రపంచంలో ఆదర్శవంతమైన ఈ దేశాన్ని ఇక్కడి ప్రజాస్వామ్య వ్యవస్థను అనగదొక్కేందుకు కేవలం ఓట్లు పొందడం కోసం కులాలు, మతాల వారీగా ప్రాంతాలవారీగా విభజించి పాలించు అనే సిద్ధాంతం ద్వారా కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. ఇటువంటి కుహానా వాదులకు ఓటు అనే ఆయుధం ద్వారా బుద్ధి చెప్పాలని, సెక్యులర్ వాదులను ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులకు ఈద్-ఉల్-ఫితర్ శుభాకాంక్షలు తెలిపి ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని ఈద్ ముబారక్ అంటూ శుభాకాంక్షలు పరస్పరం తెలుపుకున్నారు. సుడా చైర్మన్, నగర అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఏటీఎం చోరీ కేసులో ఒకరు అరెస్ట్.. నగదు స్వాధీనం

నవతెలంగాణ - హుజూరాబాద్


వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ

గత నెల 18న హుజూరాబాద్ కోర్టు పరిసర ప్రాంతాల్లోని ఏటీఎం ధ్వంసం చేసి డబ్బులు ఎత్తుకెళ్లిన వారిలో ఒకరిని అరెస్టు చేసినట్లు హుజూరాబాద్ ఏసీపీ శ్రీనివాస్ జి తెలిపారు. అతని వద్ద నుండి 60వేల రూపాయల నగదును, ఒక కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. గురువారం హుజూరాబాద్ పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఆయన కథనం మేరకు. మార్చి 18న హుజూరాబాద్ కోర్టు ఆవరణలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎంను గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసి అందులో నుండి రూ.8.64లక్షలు దొంగిలించారు. బ్యాంకు వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దొంగలను పట్టుకోడానికి నాలుగు టీమ్‌ను ఏర్పాటు చేశారు. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిరంతరం పోలీస్ టీములు కరీంనగర్, వరంగల్, సిద్దిపేట, హైదరాబాద్, కామారెడ్డి తదితర ప్రాంతాల్లో పరిశోధన చేసి ఒక అవగాహనకు వచ్చారు. సీసీ ఫుటేజ్‌లో లభ్యమైన ఆధారాన్ని బట్టి ఈ నెల 10వ తేదీన కరీంనగర్ నుండి హైదరాబాద్‌కు వెళ్తున్న కంటైనర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో సీసీ ఫుటేజ్‌లో కనిపించిన వ్యక్తి మాదిరిగా ఉండడంతో హర్యానాకు చెందిన ముషారఫ్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనిన విచారించగా తప్పు ఒప్పుకొని తన సోదరుడు సపత్, ఢిల్లీకి చెందిన ఆప్తాబ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన సాజిద్, హర్యానాకు చెందిన ఫరీదుతో కలిసి చోరీ చేసినట్టు ఒప్పుకున్నాడని ఏసీపీ తెలిపారు. రాజస్థాన్‌కు చెందిన తారీఫ్ రోడ్ వేస్‌కు చెందిన కంటైనర్‌తో ఈ దొంగతనాలు చేసే వాళ్లని తెలిపారు. గురువారం ముషారఫ్‌ను అరెస్టు చేసి అతని వద్ద నుండి 60 వేల నగదును, కంటైనర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు. పరారీలో ఉన్న మిగతా వారి కోసం అన్వేషణ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ టౌన్ సీఐ బొల్లం రమేష్, ఎస్సై సాంబయ్యగౌడ్ రాజేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ నెల్లి మొగిలి, కానిస్టేబుళ్లు అవినాష్, సంపత్ పాల్గొన్నారు.

రామడుగు ఇన్‌చార్జి ఎంపీపీకి సన్మానం

నవతెలంగాణ - రామడుగు



రామడుగు ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు స్వీకరించిన పూరెల్ల గోపాల్‌గౌడ్‌ను రామడుగు, బోయినిపల్లి మండలాల సీనియర్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు జంగం అంజయ్య, అమీరిశెట్టి సుధాకర్, కోరే గట్టయ్య అనుపురం వెంకటేష్, పూరెల్ల మనోజ్‌గౌడ్, మిర్యాల సంపత్‌రెడ్డి, గుర్రం శ్రీకాంత్‌గౌడ్, గోగురి అనంతరెడ్డి, జవ్వాజి కాంతయ్య, అనుపురం శ్రీనివాస్ పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదాం

చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ లెల్లెల బాలకిషన్



మాట్లాడుతున్న లెల్లెల బాలకిషన్

నవతెలంగాణ - కరీంనగర్

రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదామని చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ లెల్లెల బాలకిషన్ అన్నారు. గురువారం కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్), చేతి వృత్తిదారుల సంఘం, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. అనంతరం లెల్లెల బాలకిషన్, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 5 నుంచి 14 వరకు రాష్ట్ర వ్యాప్తంగా పూలే, అంబేద్కర్ జన జాతర సదస్సులు, సెమినార్లు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పూలే, అంబేద్కర్ స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగం రద్దు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టచూస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికి రాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్, బీజేపీలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని, ప్రభుత్వ రంగం మొత్తం ప్రయివేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీన వర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరమయ్యే ప్రమాదం ఉందని అన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేలా 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 వరకు 50వేలా 900కు పెరిగాయని అన్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేప్‌నకు గురైందని అన్నారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. మహాత్మా జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీని ఓడించాలని, లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కొంపెల్లి సాగర్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు, కండె రాజుకుమార్, దాసరి కనుకేశ్, కదసి కుమార్, ప్రణీత్, సురేష్, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం జిల్లా కన్వీనర్, డబ్బుల సంఘం నాయకులు గణేష్ పాల్గొన్నారు.

డంపింగ్ యార్డ్ తరలించాలి

- స్మార్ట్ సిటీ అంటే ఇదేనా
- సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం

నవతెలంగాణ - కరీంనగర్

ప్రజల అనారోగ్యానికి కారణమైన డంపింగ్ యార్డ్‌ను తరలించాలని సీపీఐ(ఎం) నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. మంటలు లేచి దట్టమైన పొగ వస్తున్న డంపింగ్ యార్డ్‌ను గురువారం సీపీఐ(ఎం) నగర కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా గుడికందుల సత్యం మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేసవిలో డంపింగ్ యార్డ్ తగలబడి పోతుందని, దీని మూలంగా దట్టమైన పొగ వ్యాపించి నగర ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులు, నగర మేయర్ శాశ్వత పరిష్కారం చూపించకపోవడం సిగ్గుచేటని అన్నారు. కేవలం కాలిపోయి పొగ వస్తున్నప్పుడు తూతూ మంత్రంగా పర్యటనలు చేసి చేతులు దులుపుకుంటున్నారని, శాశ్వతంగా డంపింగ్ యార్డ్‌ను తరలించడంలో ఎందుకు నిర్లక్ష్యం వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో తడిసినప్పుడు తీవ్రమైన దుర్వాసన వస్తుందని, వేసవిలో కాలిపోయి పొగ రావడం మూలంగా ఆటోనగర్, అలుగునూర్, హౌసింగ్ బోర్డు, కోతిరాంపూర్, కట్టరాంపూర్ భగత్‌నగర్, పాత బజార్ కాలనీవాసులు ఊపిరాడక అనారోగ్యానికి గురవుతున్నారని, బాటసారులకు దారి కనిపించక ప్రమాదాలు జరుగుతున్నా ప్రభుత్వ అధికారులు స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. పక్కనే కోట్లాది రూపాయలు వెచ్చించి తడి చెత్త, పొడి చెత్తతో కంపోస్ట్ తయారు చేస్తామని షెడ్లు నిర్మించి నిరుపయోగంగా వదిలేశారని, కంపోస్ట్ తయారు చేస్తామని చెప్పి కేటాయించిన కోట్లాది రూపాయలు ఎవరి జేబులు నింపుకున్నారని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీగా ఎంపికైన నగరంలో సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం 100 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం 100 కోట్లు కేటాయిస్తుందని గొప్పలు చెబుతున్న పాలకులు 200 కోట్ల రూపాయలను ఎక్కడ పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నగర ప్రజలపై ఇంటి పన్ను, నల్ల పన్ను, రోడ్డు పన్ను అని పన్నుల మీద పన్నులు వేస్తున్న మున్సిపల్ అధికారులు, నగర ప్రజలకు ఎందుకు సౌకర్యాలు కల్పించడం లేదని ప్రశ్నించారు. ఇప్పటికే కోవిడ్ మూలంగా ప్రజలకు శ్వాసకోస ఇబ్బందులు వచ్చాయని, డంపింగ్ యార్డ్ నుంచి వచ్చే పొగ మూలంగా ప్రజలు ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఒక పక్క తీగల వంతెన, బృందావన కాలనీ, ఆహ్లాదకరమైన బోటింగ్ ఏర్పాటు చేస్తామని గొప్పలు చెప్పుకున్న పాలకులు పక్కనే ఉన్న డంపింగ్ యార్డ్‌ను ఎందుకు తరలించడం లేదని అన్నారు. ఇప్పటికైనా నగర మేయర్ స్పందించి వెంటనే డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు పున్నం రవి, జి.తిరుపతి, కొంపెల్లి సాగర్, నాయకులు కోనేటి నాగమణి, ఆర్.శ్రీనివాస్, కనకరాజు, చెలికాని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓట్లడిగే హక్కు లేదు..

మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



నవతెలంగాణ - గంగాధర

అబద్దాలు చెప్పి అధికారం చేజిక్కించుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులకు ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. అమలుకు నోచని అబద్ధపు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలకులకు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో లబ్దిపొందిన వారిని ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమని హెచ్చరించారు. ఆరు గ్యారంటీలలో ఒకటో, రెండో అమలు చేసి గొప్పలు చెప్పడం కాదని, రెండు లక్షల రుణమాఫీ ఎప్పుడు చేస్తారో ప్రజలకు చెప్పాలని అన్నారు. పండిన పంటకు ప్రతి క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని హామీనిచ్చి అమలు చేయకుండా రైతులను ఎందుకు మోసం చేశారని ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వ్వేచినేని నవీన్‌రావు, ఏఎంసీ మాజీ అధ్యక్షుడు సాగి మహిపాల్‌రావు, ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు సామంతుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దూలం శంకర్‌గౌడ్, వేముల అంజి, దోమకొండ మల్లయ్య ఆదిమల్లు, సముద్రాల అజయ్ పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కే మద్దతు : గల్ఫ్ కార్మికులు


కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతున్న గల్ఫ్ కార్మికులు

నవతెలంగాణ-కోరుట్ల
మండలంలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు ఖతర్‌లో నివసిస్తున్న వారు 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలుపుతామని తీర్మానం చేసుకున్నామని నసీర్ తెలిపాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ కార్మికులకు ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీలలో గల్ఫ్‌లో మృతి చెందిన వలస కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల హామిని ఇచ్చిన కాంగ్రెస్‌కు పూర్తిగా మద్దతు తెలుపుతుటకు తీర్మాణం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్, మనోజ్, శ్రావణ్, రమేష్, ప్రవీణ్, లక్ష్మణ్, ఖాజా, నవాజ్, అమీన్, మణికంఠ, తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే


ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యం

నవతెలంగాణ- కొడిమ్యాల
కొడిమ్యాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం స్థలంకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తానని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ నాయకులతో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఆయన వెంట పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిలువేరి నారాయణ, పిడుగు ప్రభాకర్ రెడ్డి, జీవన్ రెడ్డి, చంద్రమోహన్ రెడ్డి నాయకులు పాల్గొన్నారు.

మహనీయులను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌ది

పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్


మాట్లాడుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-మంథని
సామాజిక విప్లవకారుడు మహాత్మాజ్యోతిబా పూలేను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జీ పుట్ట మధూకర్ అన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే197వ జయంతి సందర్భంగా మంథనిలోని ఆయన విగ్రహానికి పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళులర్పించి మహనీయుల స్ఫూర్తి దీక్ష స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ మాసం అంటేనే మహనీయుల మాసంగా పిలుస్తున్నారన్నారు. ఈ మాసంలోనే దొడ్డి కొమురయ్య,బాబు జగ్జీవన్‌రామ్, జ్యోతిబాపూలే,డాక్టర్ బీఆర్.అంబేద్కర్ వంటి మహనీయులు జన్మించారన్నారు. చదువు లేక పోవడం వల్లే అజ్ఞానంతో మనుషలం అనే విషయాన్ని మరిచి పోతున్నామని,చదువు వల్ల అవమానాలు అర్థమవుతాయని 1848వ సంవత్సరంలో మహాత్మాజ్యోతిబాపూలేకు ఎదురైన ఒక సంఘటన మన దేశ భవిష్యత్తును మార్చిందన్నారు.ఈ దేశంలో అక్షరాలకు దూరంగా ఉంచబడిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సమాజానికి విద్యాదానం చేసిన గొప్ప వ్యక్తి మహాత్మాపూలే అని వివరించారు. నాకు కుర్చీలు,అధికారం ముఖ్యం కాదని,మంథని నియోజకవర్గంలో అధికంగా ఉన్న జాతులకు రాజ్యాధికారం తీసుకు రావాలన్నదే నా లక్ష్యమన్నారు. మహాత్మాపూలేను అవమానించడంతో పాటు బాబా అంబేద్కర్, కొమురంభీం మహనీయుల విగ్రహాలను పెట్టకుండా పోలీస్‌స్టేషన్‌లో పెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని గుర్తు చేశారు. సాగునీరు లేక పంటలు ఎండుతున్న రైతుల పక్షాన దీక్షలు చేస్తే అధికారులతో కేసులు పెట్టిస్తున్నారన్నారు.

రౌడీయిజానికి, రాక్షసత్వానికి మీ పదేళ్ల పాలనే నిదర్శనం : కాంగ్రెస్ నాయకులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-ముత్తారం:
రౌడీయిజానికి, రాక్షసత్వానికి గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంథని నియోజక వర్గంలో మీ పదేళ్ల పాలనే నిదర్శనమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్యలు అన్నారు. మళ్లీ ఇప్పుడు తనపై హత్యాయత్నం అంటూ జడ్పీ చైర్మన్ కొత్త డ్రామాలు వేస్తున్నారని అన్నారు. ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మంథని ప్రాంతాన్ని రక్త చరిత్రగా మార్చిందే నువ్వంటూ జడ్పీ చైర్మన్‌పై మండి పడ్డారు. నువ్వు చేసిన తప్పుడు పనులతో ఎవరో ఏదో చేస్తే తమ నేత మంత్రి శ్రీధర్‌బాబుకు ఏం సంబంధమని అన్నారు. మంథని నియోజక వర్గ ప్రజలు సుఖిక్షంగా ఉండాలని, ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉండాలని లక్ష్యంతో తమ నేత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తాపత్రయ పడుతుంటే, ఇలాంటి వాతావరణాన్ని చెడగొట్టింది మీ అల్లుడు కాదా... దాని వెనుక ఉన్నది నువ్వు కాదా ప్రశించారు. గన్‌మెన్‌లను తీసివేయడంతో తనపై దాడి జరుగుతుందని, తనను హత మారుస్తారని అంటున్న జడ్పీ చైర్మన్ అనడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రతి చిన్న విషయాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు అంటగట్టే విధానాన్ని ముందు మానుకోవాలని హితవు పలికారు. ఇసుక క్వారీల కారణంగా మంథని నియోజక వర్గ భూగర్భ జలాలు ఎండిపోయి ప్రజలు, రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపణలు చేస్తున్న జడ్పీ చైర్మన్ ఆ ఇసుక క్వారీలకు అనుమతులు ఇచ్చింది గత బీఆర్ఎస్ ప్రభుత్వమని, నిర్వహిస్తున్నది మీ పార్టీకి చెందిన నాయకులేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వంద రోజుల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ ప్రజాహిత పాలన అందిస్తుందని అన్నారు. ఇప్పటి వరకు 42 కోట్ల జీరో టికెట్లు ఇచ్చి ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించిందని, దాదాపుగా 60 లక్షల కుటుంబాలకు 200 యూనిట్ల లోపు కరెంటు బిల్లు వచ్చిన వారికి జీరో బిల్లులు అందించామని అన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతి కుటుంబానికి 10 లక్షల రూపాయల ఆరోగ్య భద్రత కల్పించామని తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొలినేని బుచ్చంరావు, కొండల్ రెడ్డి, లక్కం ప్రభాకర్, తాటిపాముల శంకర్, బాలసాని రాజకుమార్, అనుమ రామస్వామి, ఆకోజు అశోక్ తదితరులున్నారు.

రేపు శ్రీపాద వర్ధంతి

నవతెలంగాణ-ముత్తారం:
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు వర్ధంతిని మంథని మండల కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తెలిపారు. కార్యక్రమానికి ముత్తారం మండలంలోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని అన్నారు.

దేవి రాయలింగుకు ఉత్తమ గాయకుడిగా ఉగాది పురస్కారం



నవతెలంగాణ-ధర్మారం
మండలం కేంద్రానికి చెందిన ప్రముఖ గాయకుడు దేవి రాజలింగుకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బిట్ బిట్ డాన్స్ అకాడమీ దేవా కళాబృందం వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రోధి నామ సంవత్సర ఉగాది పురస్కారాలు కార్యక్రమంలో పాల్గొనగా ఉత్తమ గాయకుడిగా ఎంపిక చేసి ఉగాది పురస్కారం అవార్డు ప్రశంసా పత్రం అందజేశారు. ధర్మారం గ్రామస్తుడైన దేవి రాజులింగు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి రచన సింగర్‌గా నవరస గాయకులుగా పాటకు ప్రాణం పోస్తూ ఎన్నో కార్యక్రమాలకు సేవ చేసిన దేవి రాజలింగుకు తెలంగాణ జానపద కళాకారుల ధూమ్ ధామ్ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ గాయకులు వంతడుపుల నాగరాజు చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు.

కొడిమ్యాల అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమా..


మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కొడిమ్యాల
ఎవరి హయాంలో కొడిమ్యాల అభివృద్ధి ఎంత జరిగిందో చర్చకు సిద్ధమా అంటూ పీసీసీ అధ్యక్షుడు గోగురి మైపాల్ రెడ్డి బీజేపీ నేతలకు సవాల్ విసిరారు.

గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ చేసిన అభివృద్ధి పైన అసత్య ప్రచార చేస్తూ బీజేపీ నాయకులు తమ ఉనికి కోసం దిగజారి మాట్లాడుతున్నారని పేర్కొన్నారు.

5 సంవత్సరాలుగా ఎంపీగా ఉన్న బండి సంజయ్ మండలానికి చేసిన అభివృద్ధిపైన శ్వేతపాత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పుడు కొడిమ్యాల మండల కేంద్రంలో మోడల్ స్కూల్, కస్తూరిభా స్కూల్, జూనియర్ కళాశాల,సబ్ స్టేషన్, జిల్లా స్థాయిలో జేఎన్టీయూహెచ్ కళాశాల ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చిలువెరీ నారాయణ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, బీసీ సెల్ నాయకులు కాడారి మల్లేశం, పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

▸ శాఖపూర్ ఈద్గాలో శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి కొప్పుల


వెల్గటూర్‌లో..

నవతెలంగాణ-వెల్గటూర్
ఉమ్మడి మండలాల్లోని గుల్లకోట, జగదేవ్‌పేట, శాఖపూర్, అంబారిపేట, పాతగుడూర్ గ్రామాలలోని ఈద్గాల వద్ద అత్యంత పవిత్రమైన రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పండు గను పురస్కరించుకుని పెద్దఎత్తున ముస్లీం-మైనార్టీ సోదరులు నమాజ్ నిర్వహించారు. ఈ మాసంలో పవిత్ర దివ్య ఖురాన్ గ్రంథం ఆవిర్భావం జరిగినందున ముస్లీం-మైనార్టీ ప్రజలు అత్యంత పవిత్రమైనదిగా భావించి నెల రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలు చేపట్టి నెలవంక దర్శనమియ్యడంతో ఈద్ ను జరుపుకోవడం ప్రత్యేకత, శాఖపూర్ గ్రామంలో నిర్వహించిన ఈద్ వేడుకల్లో మాజీ మంత్రి, భారాస పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ హాజరై ముస్లీం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల పరిషత్ కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ రియాజ్, ఇమామ్, మౌజాన్, సదర్, ముస్లీం మతపెద్దలు మహ్మద్ సలీం, రఫీ, పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం
ఇబ్రహీంపట్నం మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో ముస్లీం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఎస్సారెస్పీ కాల్వ పక్కన ఉన్న ఈద్గాలో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.


ఇబ్రహీంపట్నంలో


రాయికల్‌లో..

నవతెలంగాణ,రాయికల్:
పట్టణంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముస్లీంలు మసీదులకు వెళ్లి భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. చిన్నా పెద్దలు పరస్పరం ఆలింగణం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.

నవతెలంగాణ-కోరుట్ల
పట్టణంతో పాటు మండలంలోని ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం మసీదులలో ప్రార్థనలు చేసి ఒకరికొకరు మిఠాయిలు తినుపించుకుంటూ అందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మహాత్మా జ్యోతిభా పూలే జయంతి వేడుకలు


జగిత్యాల టౌన్‌లో...

నవతెలంగాణ-జగిత్యాల టౌన్
మొట్టమొదటి భారత దేశ సంఘసంస్కర్త జ్యోతి బాపూలే జయంతిని ప్రజాసంఘాల కార్యాలయంలో నిర్వహించి, ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త గర్వాంధుల రమేష్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే అంటరాని తనం కుల వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన యోధుడని, స్త్రీ విద్య కోసం పూలే చేసిన కృషి అనన్య సామాన్యం అనితర సాధ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమ వేడుకలో ఎస్ఎఫ్ఐ నాయకులు బచ్చల వినోద్, డీవైఎఫ్ఐ బొమ్మెన జీవన్, చంద్రయ్య, వెంకట చారి, శేఖర్, శ్రీనివాస్, వనిత తదితరులు పాల్గొన్నారు.


ఇబ్రహీంపట్నంలో..

నవతెలంగాణ ఇబ్రహీంపట్నం
మహాత్మాజ్యోతిబాపూలే 197జయంతి ఇబ్రహీంపట్నం మండలంలోని వర్షకొండ గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం ఏవైఎస్ అధ్యక్షుడు తాండ్ర అజయ్ ఉప అధ్యక్షులు గుజ్జరి రాహుల్ నాయకులు దొంతుల తుక్కారం, మామిడిసురేష్ రెడ్డి, తాండ్ర గంగాధర్, వెంకటేష్,లింగారెడ్డి, తిరుమలేష్, డీలర్ నర్సయ్య అక్షయ్, పాల్గొన్నారు


కోరుట్లలో..

నవతెలంగాణ-కోరుట్ల
పట్టణంలోని సి ప్రభాకర్ భవన్‌లో గురువారం జ్యోతిరావుపూలే జయంతిని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట బాస్కర్ హాజరై మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి వారి విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, కుల వ్యవస్థ నశించాలని సాంఘీక దురచారలకు వ్యతిరేకంగా సమసమాజ స్థాపన కోసం తన జీవిత కాలం పోరాడిన మానవాతావాది మహాత్మా జ్యోతిబాపూలే అని ఆయన ఆశయాల సాదనకై ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాస భూమయ్య, చెన్న విశ్వనాథం, రాసకొండ పెద్ద దేవయ్య, వుయ్యాల నర్సయ్య, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


పెగడపల్లిలో...

నవతెలంగాణ- పెగడపల్లి:
పెగడపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మహాత్మజ్యోతిరావు పూలే 198 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడు తూ సమాజంలోని కులమత మూఢనమ్మకాల నిర్మూలనకు కృషిచేసిన గొప్ప మహనీయుడు జ్యోతిరావు పూలే అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరెల్లి లక్ష్మి రాజ్యం, బొమ్మెనస్వామి, ఇస్లావత్ రవి నాయక్, బీరయ్య, రాజేశం, రాజారత్నం, సాగర్, అజయ్, దుర్గాప్రసాద్, స్వామి, నాయకులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రలపై పోరాడుదాం

▸ కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ ▸ మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి

నవతెలంగాణ-పెద్దపల్లి
రాజ్యాంగాన్ని రద్దు చేసే బీజేపీ కుట్రల పై పోరాడుదామని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్ అన్నారు. గురువారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ..పూలే, అంబేద్కర్ జయంతి స్ఫూర్తి తో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగంను రద్దు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తుందని అన్నారు. 3000 ఏళ్ల కిందటి మనుస్మృతినీ ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టచూస్తుందని అన్నారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధం లేని జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికి రాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్, బీజేపీలు నేటి దేశభక్తి ఫోజు పెడుతున్నాయని విమర్శించారు. లాభాలు వచ్చే నవరత్నాలు లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని, ప్రభుత్వ రంగం మొత్తం ప్రయివేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడని అన్నారు. దేశంలో 2014 గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల సంఘటన జరిగితే అవి 2021 వరకు 50 వేల900 లకు పెరిగాయని అన్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికారంలోఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందని అన్నారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు? అని ప్రశ్నించారు. మహాత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ౦ని ఓడించాలని, లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేద్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బీజేపీ దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్నికాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పెద్దపల్లి ఏరియా కార్యదర్శి సిపెల్లి రవీందర్, కేవీపిఎస్ జిల్లా నాయకులు కుమ్మరి నవీన్, కుమ్మరి సదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గూటికి మాజీ సర్పంచ్‌లు


పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

నవతెలంగాణ-రాయికల్:
మండలంలోని మాజీ సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు అనుపురం శ్రీనివాస్ గౌడ్‌తో పాటు,మూటపల్లి,కొత్తపేట్, ఒడ్డే లింగాపూర్, శివాజీ నగర్, కుర్మపల్లి, ఆలియా నాయక్ తండా, తాట్లావాయి గ్రామాలకు చెందిన తాజా మాజీ సర్పంచులు బీఆర్ఎస్ పార్టీని వీడి నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి టి.జీవన్ రెడ్డి సమక్షంలో జగిత్యాలలోని దేవిశ్రీ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు.

కాంగ్రెస్‌కు మాదిగల ఓట్లు అడిగే నైతిక హక్కు లేదు



నవతెలంగాణ-జగిత్యాల టౌన్
జగిత్యాల పట్టణ కేంద్రంలోనీ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎమ్మార్పీస్, అఖిలపక్షం ఆధ్వర్యంలో నిరసన చేపట్టి కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అంటే మాలల పెత్తనం, రెడ్డిల రాజ్యం అని అర్థం అన్నారు. అందుకే తెలంగాణలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు ఒక్క టికెట్ కుడా కేటాయించకుండా మాలలకు కాంగ్రెస్ కొమ్ము కాసిందని, మాదిగలను ఓట్లు వేసే యంత్రాలుగానే కాంగ్రెస్ భావిస్తోందని, మాలలకు నెత్తి మీదకు ఎక్కించుకోవడం, మాదిగలను పాదాల కింద అణచి పెట్టడం అనాదిగా కాంగ్రెస్ అధికారికంగా అమలు చేస్తున్న ఆచారం అని, ఇంతటి అవమానం చేసిన కాంగ్రెస్ పార్టీ పట్ల మాదిగ జాతి రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రతీకారం తీర్చుకుంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు దూమల గంగారం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు సురుగు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లిఅనిల్, ముప్పరపు రామస్వామి, అఖిలపక్షం నాయకులు సంగెం ముత్యం, పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

నవతెలంగాణ-కోరుట్ల
మండలంలోని అయిలాపూర్ గ్రామానికి చెందిన మారంపెల్లి విశ్వతేజ (22) బుధవారం రాత్రి ఇంటిలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని చనిపోయాడని ఎస్ కిరణ్‌కుమార్ తెలిపాడు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ తండ్రి 2 నెలల క్రితం చనిపోవడంతో మనస్థాపం చెంది, ఉరివేసుకుని చనిపోయినట్లు మృతుని తల్లి మారంపెల్లి చిన్న లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపాడు.

నాణ్యమైన సరుకుల విక్రయదారులకు సర్టిఫికెట్‌ల ప్రధానం

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం
ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో భవానీ కిరణంలో ప్రజలకు నాణ్యమైన సరుకులను విక్రయాలు చేస్తున్న కిరాణా దుకాణం నిర్వహకుడు ద్యావరశెట్టి శివానందంకు నేషనల్ శాంపుల్ సర్వే అధికారులు సర్టిఫికెట్‌ను గురువారం ప్రధానం చేశారు. సంబంధిత అధికారులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, జగిత్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో కిరాణా షాపులు నిర్వహిస్తున్న వాటిని గత కొంతకాలంగా గమనిస్తూ నాణ్యమైన సరుకులు ప్రజలకు అందజేస్తున్న వారిని గుర్తించి సర్టిఫికెట్ల ప్రధానం చేసినట్లు అధికారులు తెలిపారు.


సర్టిఫికెట్ అందజేస్తున్న అధికారులు

పూలే ఆశయ సాధనకు కృషి చేయాలి

అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్



నవతెలంగాణ-పెద్దపల్లి
మహనీయులు మహాత్మా జ్యోతిబా పూలే ఆశయ సాధనకు మనమంతా కృషి చేయాలని అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మహాత్మ జ్యోతిబా పూలే జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జీవీ శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మహనీయుల జీవిత చరిత్ర, వారు సాధించిన విజయాలు, మంచి సమాజం ఏర్పాటు కోసం వారు చేసిన కృషి అందరికీ తెలియాలని, జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుతామని అన్నారు. సామాజిక అసమానతలు దూరమయ్యేందుకు మన వంతు కృషి చేయాలని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. విద్య అందరికీ అందాలని పూలే దంపతులు కృషి చేశారని అదనపు కలెక్టర్ తెలిపారు. బాలికల విద్యపై పూలే దంపతులు చిత్తశుద్ధితో పనిచేశారని, స్త్రీలు విద్యా వంతులు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. మహనీయుల ఆశయాల సాధనకు మనమంతా కృషి చేయాలని, సమాజంలో ఉన్న దురాచారాలు తొలగించేందుకు మహనీయులు తీవ్ర కృషి చేశారని, నవ సమాజ నిర్మాణం కోసం మహనీయులు చూపిన బాటలో మనమంతా నడవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, జిల్లా అధికారులు,పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
రాజన్న సిరిసిల్ల-కరీంనగర్
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

వస్త్ర సంక్షోభాన్ని నివారించాలి

- చేనేత జౌళిశాఖ కమిషనర్‌ను కలిసిన జేఏసీ సభ్యులు

- సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి



చేనేత జౌళిశాఖ కమిషనర్‌ని కలిసి వినతి పత్రాన్ని అందజేస్తున్న జేఏసీ సభ్యులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ సంక్షోభాన్ని నివారించి, సమస్యలు పరిష్కరించాలని చేనేత జౌళీశాఖ కమిషనర్‌ను హైదరాబాదులో వస్త్ర పరిశ్రమ అనుబంధ సంఘాల జేఏసీ నాయకులు కలిశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు హైదరాబాద్ సచివాలయం లో చేనేత జౌళిశాఖ కమిషనర్ అలుగు వర్షిణితో సిరిసిల్ల జేఏసీ నాయకులు బుధవారం సమావేశమైయ్యారు. కాగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ స్థితిగతులు, నెలకొన్న సమస్యలు, పరిష్కార మార్గాలు, తదితర విషయాలపై చర్చించినట్లు జేఏసీ సభ్యులు తెలిపారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సమస్య పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని, సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపినట్లు పేర్కొన్నారు. అనంతరం మంత్రి ప్రభాకర్ గౌడ్‌ను కలిసి సమస్యలు తొందరగా పరిష్కరించాలని కోరినట్లు జేఏసీ సభ్యులు తెలిపారు. ఈ సమావేశంలో జేఏసీ కన్వీనర్లు మూశం రమేష్, పంతం రవి, సభ్యులు కూరపాటి రమేష్, మండల సత్యం, మంచె శ్రీనివాస్, తాటిపాముల దామోదర్, గోలి వెంకటరమణ, యేల్దండి శంకర్, కోడం రమణ, సిరిసిల్ల రవీందర్, సిరిమల్లె సత్యం, కుమ్మరికుంట కిషన్, వేముల దామోదర్, పిస్క మధు, కోడం అశోక్, గౌడ రాజు, గోనె పర్శరాములు, ఏనుగుల ఎల్లయ్య కొక్కుల వెంకటేశం, ఎల్దంది దేవదాస్, బండారి అశోక్, నక్క దేవదాస్, గుండు రమేష్, గోవిందు రవి పాల్గొన్నారు



వస్త్ర పరిశ్రమ సమస్యలు పరిష్కరించాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌ని కలిసిన జేఏసీ నాయకులు

అమ్మవారికి ఘనంగా పూజలు..



కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ : పట్టణంలో 34వ వార్డులో పునః నిర్మించిన శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారి విగ్రహ ప్రాణ ప్రతిష్టాపన మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం బంగారం మైసమ్మ దేవాలయం రెండో రోజు ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం, కుంకుమ పూజ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో బీఆర్ఎస్ నాయకులు గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం శ్రీనివాస్, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బొద్దుల భాస్కర్, స్థానిక కౌన్సిలర్ దార్ల కీర్తన సందీప్, భక్తులు, పాల్గొన్నారు.

నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

- నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్
- ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు



పనులను అడ్డుకున్న రైతులు



రైతులతో మాట్లాడుతున్న పోలీసులు

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ : నష్ట పరిహారం ఇవ్వకుండానే మెడికల్ కళాశాల అదనపు భవన నిర్మాణాలను చేపడుతున్నారని బాధిత రైతులు నిర్మాణ పనులను అడ్డుకొని ఆందోళన చేపట్టారు. నమ్మించి మోసం చేసి గతంలో మెడికల్ కళాశాలను నిర్మించారని, ఇప్పుడు నష్టపరిహారం ఇచ్చిన తర్వాతనే అదనపు భవనాల నిర్మాణాలను చేపట్టాలంటూ రైతులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ పెద్దూరు శివారులోని సర్వే నంబర్ 406లో ఉన్న 30 ఎకరాల ప్రభుత్వ భూమిని గతంలో 40మంది నిరుపేద రైతులకు జీవనోపాధి కొరకు అందజేసింది. జిల్లా కేంద్రానికి మెడికల్ కళాశాల మంజూరు కావడంతో అప్పటి మంత్రి కేటీఆర్ జిల్లా కలెక్టర్‌తో కలిసి రైతులకు సమాచారం ఇవ్వకుండానే 36ఎకరాల స్థలాన్ని కళాశాలకు కేటాయించారు. దీంతో తమ భూములను తీసుకోవద్దంటూ రైతులు ఆందోళన చేయడంతో రైతులతో కేటీఆర్ మాట్లాడి నష్టపరిహారంతోపాటు వాణిజ్య, వ్యాపారానికి సంబంధించిన భూములలో బాధిత రైతులకు 800గజాల చొప్పున అందిస్తామని హామీ ఇచ్చి కళాశాలను నిర్మించారు. కేటీఆర్ ఇచ్చిన హామీని అమలు చేయాలని నాటి నుండి అధికారుల చుట్టూ తిరిగి రైతులు విసిగి పోయారు. ఇదే క్రమంలో గత కొద్దిరోజుల క్రితం నుండి మెడికల్ కళాశాల అదనపు భవన నిర్మాణ పనులను చేపట్టగా రైతులు నష్టపరిహారం చెల్లించాలని అడ్డుకుంటూ వస్తున్నారు. గురువారం రోజు నిర్మాణ పనులను చేపట్టగా, రైతులు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి అడ్డుకున్నారు. పరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని ఆందోళన చేశారు. పలుమార్లు అధికారుల చుట్టూ దిగిన పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సిరిసిల్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రైతులను శాంతింప చేశారు. 9వ వార్డు కౌన్సిలర్ లింగుపల్లి సత్యనారాయణ, పెద్దూర్ సింగిల్ విండో డైరెక్టర్ సలంద్రీ బాలరాజుయాదవ్, ఉలిసే తిరుపతి, కమలాకర్ రావ్, ఆకునూరి బాలరాజ్, రెడ్యానాయక్, రైతులు ఉన్నారు.

విప్‌కు అంబేద్కర్ జయంతి వేడుకల ఆహ్వానం



ఆహ్వాన లేఖను అందజేస్తున్న బహుజన సేన సభ్యులు..

నవతెలంగాణ - వేములవాడ రూరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 133వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను బహుజన సేన ఆహ్వానించారు. గురువారం బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే అంబేద్కర్ 133వ జయంతి వేడుకకు ముఖ్య అతిథిగా వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ ఈనెల 14వ తేదీన నిర్వహించబోయే భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వేడుకలకు ముఖ్యఅతిథిగా వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీనివాస్‌ను ఆహ్వానించినట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో బహుజన సేన ఆర్గనైజేషన్ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉన్న పట్టణంలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణం, లైబ్రరీ ఏర్పాటు చేయాలని ఇచ్చిన వినతి పత్రాన్ని దృష్టిలో ఉంచుకొని వారు ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే అభివృద్ధి చేయడం ప్రజాస్వామ్య పాలనకు గొప్ప సూచికగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన, ప్రధాన కార్యదర్శి లక్కే సాగర్, వేములవాడ మండల అధ్యక్షుడు నేదురి రాజకుమార్, సింగారపు ప్రశాంత్, నేదురి శ్రీకాంత్, కుమ్మరి దీపక్, నేదురి వంశీ, మహంకాళి బాబు, కల్లేపల్లి హేమంత్ పాల్గొన్నారు.

నేడు తాగునీటి ప్లాంట్ నిలిపివేత

నవతెలంగాణ - సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని నీటి శుద్ధి కేంద్రం నుంచి శుక్రవారం నీటి సరఫరా నిలిపివేయడం జరుగుతుందని మిషన్ భగీరథ అధికారులు గురువారం పేర్కొన్నారు. జిల్లాలోని సిరిసిల్ల వేములవాడ, చొప్పదండి నియోజకవర్గాలతోపాటు సిరిసిల్ల వేములవాడ మునిసిపాలిటీలకు నీటి సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. తిరిగి శనివారం మిషన్ భగీరథ నీటి సరఫరా పునరుద్ధరిస్తామని, ప్రజలు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

NOTICE
IN THE COURT OF THE HON'BLE I ADDL.DISTRICT & SESSIONS JUDGE AT SIRCILLA
O.S. No. 6 of 2021
Between: -
Kottala Lachi Reddy ...Plaintiff
And
Kottala Yellavva & 12 Others ...Defendants

To,
D8: Malothu Ram Chander, s/o Chatrunayak, aged 51 years, occ: Real estate Broker, r/o H.No.7-2-221, Mankammathota locality of Karimnagar town, Mandal and District

Whereas the above named plaintiff filed above referred suit against the defendants herein for partition and separate possession of suit schedule properties and for declaration that, Regd. Documents pertaining to suit schedule properties are null and void and not binding on the plaintiff to the extent of his share over the same.

Take notice that the above suit is posted on: **19-04-2024 at 10.30 A.M.** for the appearance of you the defendant no. 8 in person or through duly authorized Counsel, before this Hon'ble Court, failing which the matter would be adjudged in your absence.

//BY ORDER OF THE COURT//
Sd/-
S. VASANTHAM
ADVOCATE, SIRCILLA
MOBILE NO: 9440432632

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.606 of 2021.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer PEDDAPALLI, Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Yrs, R/o.Karimangar. ...Disputant
VERSUS
RAJESHWAR RAO MERUGU & Others
1.RAJESHWAR RAO MERUGU, S/o.Ilaiah, Aged About: 51years, Occ: Mr Payroll Rgm Gdk-10 Incline, R/o.HNO.ST2-2221, 8INCLINE COLONY, KAMNPOOR, PEDDAPLLY,TELANGANA
3.CHANDRAMOULI MANCHIKATLA, s/o RAMASWAMY M, aged about 44 years, Occ: Sgt Muppiri thota, R/o.H,NO:4-69/41/2E, THEEGALAGUTTAPALLY, KARIMNAGAR, KARIMNAGAR, TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted **on 30-04-2024** for your appearance On that day you have to appear in person **at 11.00 A.M.** Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.681 of 2020.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer, PEDDAPALLI, Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Years, R/o.Karimangar. ...Disputant
VERSUS
SANTHOSH ILLANDULA & Others
1.SANTHOSH ILLANDULA, S/o. Lachaiah, aged about: 38years, Occ: Paddy And Rice Business Manthani, R/o.10-70,MANDATA, MANTHANI, DIST-PEDDAPALLY TELANGANA.
2.SRIDHAR KOMURAVALLI, S/O CHANDRAMOULI, aged about 36 years, Occ: Develop, R/o.HNO 12-759,REDDY COLONY,MANCHERIAL, MANCHERIAL,TELANGANA.
3.JAMUNARANI GOLLA, D/O VENKAT RAJAM, aged about 55 years, Occ: Vocatinal Training Instructor, R/o. HNO-18-201, MAMINDLAWADA, HUZURABAD, KARIMNAGAR,TELANGANA.
4.ANIL KOKKULA, S/O LAXMAN, Aged About 37 Years, Occ: Prop Of Sri Yuva Fashions Manthani, R/o.HNO 4-95, GANDHICHOWK, MANTHANI, PEDDAPALLI ,TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted **on 30-04-2024** for your appearance On that day you have to appear in person **at 11.00 A.M.** Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.597 of 2021.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer GODVARIKHANI-1 , Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Years, R/o.Karimangar. ...Disputant
VERSUS
KOTHAPALLI RAJU & Others
2.BANDI RAJAGOUD, S/o.Kista Goud, Age:44Yrs, Occ:Security Guard, S & PC RG-III, RG-III Area, R/o.Q.No: 314, 1st Zone, Manda marri, Mdl: Mandamarri, Dist: Mancherial.
3.ETHIRAJ SATHAIAH, S/o.Laxm aiah, Age:54Yrs, Occ: Trolley Operator, RGM-II, CHP, GDK OC-III, RG-IIArea, R/o.H.No:10-2-279, Veerlapally, Ramagundam, Dist: Peddapalli. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted **on 30-04-2024** for your appearance On that day you have to appear in person **at 11.00 A.M.** Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.599 of 2021.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer GODVARIKHANI-1 , Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Years, R/o.Karimangar. ...Disputant
VERSUS
SAMUDRALA PRASHANTH & Others
1.SAMUDRALA PRASHANTH , S/o.Rajabapu, Aged About: 36yrs, Occ: Paddy BusinessAnd Rice Mill Supervisor, R/H.NONO 10-52, VILL MANDATA, MANTHANI,PEDDAPALLI,TELANGANA...
3.KASARLA VENKATY , S/O BHEEMAIAH, Aged About 53 Years, Occ: General Mazdoor Civil Rg-1, R/o.HNO 1015-D,JAWAHAR NAGAR, GODAVARIKANI, PEDDAPALLI,TELANGANA.
4.KANNURI RAJALINGU , S/O KISTAIAH, aged about 56 years, Occ: General Mazdoor Gdk Oc-3, R/o.Q.NO T2-92, THILAKNAGAR, GODAVARIKANI, PEDDAPALLY TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted **on 30-04-2024** for your appearance On that day you have to appear in person **at 11.00 A.M.** Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.881 of 2021.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer GODVARIKHANI-1 , Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Years, R/o.Karimangar. ...Disputant
VERSUS
SRINIVAS CHALLA & Others
1.Mr.SRINIVAS CHALLA, S/o. Balaiah, Aged About: 47years, Occ: Kapil Chit Agent, R/o.H.NO. 4-6-426/4/F, ANNAPURNA COLONY NTPC, GODAVARI KHANI, Ramagundam Dist Peddapalli,TELANGANA
3.RAJANNA DASARI, S/o ERRAIAH D, Aged About 54 Years, Occ: General Mazdoor Medipalli Oc, R/o.Q,NO:T2-294, GMCOLONY, GODAVARIKHANI, Ramagundam Dist Peddapalli,TELANGANA. ....Opponents
Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted **on 30-04-2024** for your appearance On that day you have to appear in person **at 11.00 A.M.** Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.
DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS / ARBITRATION KARIMNAGAR
A R B NO.600 of 2021.
Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Legal Officer GODVARIKHANI-1 , Branch, V.Ramesh S/o.Kanakaiah Aged about:32 Years, R/o.Karimangar. ...Disputant
VERSUS
BATHULA MALLESH & Others
1.BATHULA MALLESH , S/o. Durgaiah, Aged About: 46years, Occ: Private Works, R/o.H.NO-14-4-90/1, JAWAHAR NAGAR GODAVARIKHANI,Peddapalli, TELANGANA.
3.MANOJ KUMAR MABBU, S/O KISHAN, Aged About 30 Years, Occ: General Mazdoor Gdk-10 Incline Rg-3 Area, R/o.H.NO.7-2-5 33/18, GANGA NAGAR, GODHA VARIKHANI, PEDDAPALLI TELANGANA.
4.SRINIVAS ASAM, S/O POSHAM Aged About 55 Years, Occ: Coal Filler Rg-1 Area Gdk-2 Incline, R/o.H.NO.17-3-97/10,DWARAKA NAGAR, GODHAVARIKHANI, PEDDAPALLY,TELANGANA. ....Opponents
మండలంలో ముస్లీం సోదరులు రంజాన్ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ముస్లీం సోదరులు నూతన దస్తులు ధరించి చిన్న, పెద్ద తేడా లేకుండా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మాహేమ్మదీయ, ఖాదీమ్ జామే మసీద్‌లతో పాటు రాచర్ల గొల్లపల్లి, బొప్పాపూర్, వెంకటాపూర్, నారాయణపూర్, బండలింగంపల్లి, మసీదుల వద్ద, ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రార్థనలు చేశారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకల్లో చిన్నారులు, యువకులు, వృద్ధులు ఈద్గాలకు తరలివచ్చి ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీంల మత గురువులు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. అనంతరం హిందూ, ముస్లీంలు కులమతాలకు అతీతంగా ఒకరినొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ ఈద్ ముభారక్ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రంజాన్ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు అప్సరా అజ్జు ఇంటిలో రంజాన్ పండుగా సందర్భంగా ఇచ్చిన విందులో కాంగ్రెస్ పార్టీ, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు, సింగిల్ విండో అధ్యక్షులు గుండారపు కృష్ణారెడ్డి, సెస్ డైరెక్టర్ వరుస కృష్ణహరి, నాయకులు అందె సుభాష్, ఎలందుల నర్సింలు, కొడిమోజు దేవేందర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ గౌస్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి వంగ గిరిధర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి పాల్గొన్నారు.



చందుర్తి : రంజాన్ వేడుకల్లో జెడ్పిటిసి

నవతెలంగాణ - చందుర్తి :

మండలం లోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు రంజాన్ పండుగ ను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా ప్రాదేశిక సభ్యులు నాగం కుమార్ పాల్గొని ముస్లిం సోదరులు పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ - రుద్రంగి :

రుద్రంగి మండలకేంద్రంలోని ఈద్గా వద్ద రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈసందర్భంగా మైనారిటీ సంఘం అధ్యక్షుడు మహ్మద్ షాదుల్లా మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలు అందరం ఉపవాసా దీక్షలు చేస్తూ అల్లా ఆశీస్సులు పొందుతామని అన్నారు.నమాజ్ చేసిన అనంతరం ఒకరికి ఒకరు అలయ్ బలయ్ తీసుకొని రంజాన్ శుభాకాంక్షలు చెప్పుకున్నట్టు తెలిపారు. ఎంతో పవిత్ర మాసంగా పిలుచుకునే రంజాన్ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు.ఆ అల్లా దయవల్ల ప్రతి ఒక్కరు సుఖసంతోషాలతో ఉండాలని ప్రతి సంవత్సరం రంజాన్ పండుగను ఇలాగే మత సామరస్యంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.



రుద్రంగి: ఈద్గా వద్ద నమాజ్ చేస్తున్నా ముస్లిం సోదరులు

మహాత్మా జ్యోతి రావు ఫూలే జయంతి వేడుకలు

జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకోవాలి..
ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్




వేములవాడ రూరల్ : నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విప్ ఆది

నవతెలంగాణ - వేములవాడ రూరల్ :

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి వేడుకలను ప్రభుత్వవిప్ ఆది శ్రీనివాస్ నివాసంలో, వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, అధ్యక్షులు, గుడిసె సదానందం మాట్లాడుతూ మహిళలకు, బడుగు బలహీనర్గాలకు,అగ్ర వర్ణ పేదలకు చదువును అందించిన గొప్ప మహనీయుడని, విద్య లేకపోతే జ్ఞానం నశిస్తుందని,జ్ఞానం లేకపోతే అభివృద్ధి లోపిస్తుందని అభివృద్ధి లేకపోతే సంపాదన నశిస్తుందని గాఢంగా విశ్వసించిన గొప్ప మేధావి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ జ్యోతిరావు పూలేను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవదూత రజనీకాంత్, ఉపాధ్యక్షులు ప్రతాప సంతోష్, మాజీ అధ్యక్షులు పోత్తూరు అనిల్ కుమార్, పెంట రాజు, కే. విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గుజ్జె మనోహర్, పంపరి శంకరయ్య, మహిళ న్యాయవాది అన్నపూర్ణ , మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - గంభీరావుపేట :

మహాత్మా జ్యోతిరావుపూలే 198 వ జయంతి వేడుకలను పే బ్యాక్ టు సొసైటీ గంభీరావుపేట ఆధ్వర్యంలో కేజీ టూ పీజీ ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పూలే ప్రజలకు సమాన హక్కులను పొందటానికి సత్యశోధక్ సమాజ్‌ను ఏర్పాటు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశాడన్నారు. నేటి నుంచి నూతన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంటి గంగారాం, అంబటి రవీందర్, సుందరగిరి షీలా కుమార్,పంతం ప్రభాకర్, తాటిపెల్లి రాజయ్య, దోసల మధు,జీడి రవీందర్, మరాఠి అజయ్ కుమార్, బార భాను మరాఠి రాజ మల్లికార్జున్ పాల్గొన్నారు.



గంభీరావుపేటలో...

నవతెలంగాణ - ముస్తాబాద్

మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి ఉత్సవాలు ఆవునూరు, గూడెం, కొండాపూర్, మద్దికుంట, మోహినికుంట, నామాపూర్, బంధనకల్, గూడెం, కొండాపూర్, పోతుగల్, ముస్తాబాద్‌తోపాటు పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి ఉత్సవాలలో ముదిరాజ్ సామాజిక వర్గ సభ్యులతో పాటు నాయకులు, యువకులు, గ్రామస్తులు,, పలు పార్టీల మండల అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ముస్తాబాద్ లో...

బీసీ భవన్‌లో..

నవతెలంగాణ - సిరిసిల్ల :

భారతీయ తొలి సామాజిక సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్శ హన్మాండ్లు అన్నారు. గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీసీ భవన్‌లో పూలే 198వ జయంతిని బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పర్శ హన్మాండ్లు హాజరై మాట్లాడారు. పూలే చిత్రపటం వద్ద కేక్ కట్ చేసి స్వీట్స్ పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఏలూరి చంద్రకాంత్, తడుక కమలాకర్, కంచర్ల రవి గౌడ్, కందుకూరి రామగౌడ్ కంచర్ల రాజు, ఇల్లంతకుంట తిరుపతి, శ్రీనివాస్, బాలు, శ్రీకాంత్, శ్రీధర్, రాములు పాల్గొన్నారు.



సిరిసిల్ల : బీసీ సంక్షేమ సంఘం ప్రతినిధులు

కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు చొప్పదండి ప్రకాష్, నాగుల సత్యనారాయణ గౌడ్, కాముని వనిత, ఆకునూరి బాలరాజు, సుర దేవరాజు, ఎళ్లే లక్ష్మీనారాయణ, కోడం శ్రీనివాస్, గుల్లపల్లి రామానుజం, రెడ్డి నాయక్ ,రాగుల జగన్, కాముని నలినీకాంత్ బొప్ప దేవయ్య పాల్గొన్నారు



సిరిసిల్ల: కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలు

జ్యోతిరావు పూలే జీవితం ఆదర్శనీయం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముశం రమేష్

నవతెలంగాణ - సిరిసిల్ల టౌన్ :


మహాత్మా జ్యోతిరావు పూలే ఆదర్శనీయమని, పూలే ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు నడుచా కోవాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మూశం రమేష్ అన్నారు. సీపీఎం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ మాట్లాడుతూ సామాజిక కార్యకర్తగా, వర్ణ వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సంఘ సంస్కర్త అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. బడుగు, బలహీన వర్గాల కొరకు ఎంతగానో కషి చేశారని, పూలే జీవితం భావితరాలకు మార్గదర్శకం అన్నారు. ప్రజా నాట్యమండలి జిల్లా అధ్యక్షులు నందిమల్ల రాములు మహాత్మ జ్యోతిరావు పూలేపై పాటలు పాడారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు కోడం రమణ సూరం పద్మ, నాయకులు నక్క దేవదాస్, గుండు రమేష్, సిరిమల సత్యం ఒగ్గు గణేష్, బెజిగం సురేష్, బింగి సతీష్, సందు పట్ల పోచ మల్లు, తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల టౌన్ : నివాళులు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ - చందుర్తి

మండల కేంద్రంలో గురువారం బీఆర్ఎస్ నాయకులు జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా ఆయన చిత్ర పటానికి పులా మాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మెన్ తిప్పని శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చిలుక పెంటయ్య, బత్తుల కమలాకర్ పాల్గొన్నారు.



చందుర్తి : జ్యోతిరావు పూలే కు నివాళులు అర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

మండల కేంద్రంలో మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు గురువారం బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు అందే శ్రీనివాస్ ఆధ్వర్యంలో అదేవిధంగా జడ్పిటిసి కార్యాలయంలో జడ్పిటిసి చీటి లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బిఎస్‌పి నియోజకవర్గ అధ్యక్షులు తాటిపల్లి అంజయ్య, మండల ఇంచార్జీ లింగాల సందీప్‌లు మాట్లాడారు. నారాయణపూర్ గ్రామంలో ముదిరాజ్ యుత్ సంఘం అధ్యక్షుడు జెల్లె శ్రీనివాస్, బిసి సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి పర్శహన్మండ్లు, కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి సంజీవ్, మండల కార్యదర్శులు అందే ఈశ్వర్, సోషల్ మీడియా ఇంచార్జీ గడ్డమీది సాయి చంద్, బండి ఉదయ్‌లు పాల్గొన్నారు.



ఎల్లారెడ్డిపేట : నివాళులర్పిస్తున్న నాయకులు

రాజ్యాంగ రద్దుకు బీజేపీ కుట్ర..
- 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గద్దెదించుదాం..
- కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి నగరాజు..



వేములవాడ: నివాళులర్పిస్తున్న కేవీపీఎస్, సిఐటియు నాయకులు..

నవతెలంగాణ - వేములవాడ :

మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతిని వేములవాడ సీఐటీయూ కార్యాలయంలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు, గురువారం పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు మాట్లాడుతూ ఏప్రిల్ 5 నుండి 14 వరకు రాష్ట్రవ్యాప్తంగా పూలే అంబేడ్కర్ జన జాతర సదస్సులు సెమినార్లు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. పులే, అంబేడ్కర్ జయంతి స్ఫూర్తితో కుల వివక్ష వ్యతిరేక ఉద్యమాన్ని, సామాజిక, న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. 3వేల ఏళ్ల కిందటి మనుస్మృతిని ప్రాచీన భారత రాజ్యాంగంగా ప్రవేశపెట్టజూస్తుందని మండిపడ్డారు. స్వతంత్ర పోరాటంలో ఏమాత్రం సంబంధంలేని, జాతీయ జెండాను వ్యతిరేకించి భారత రాజ్యాంగం పనికిరాదని ప్రకటించిన ఆర్ఎస్ఎస్, బీజేపీలు నేడు దేశభక్తి ఫోజులు కొడుతున్నాయని విమర్శించారు. నవరత్నాలాంటి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చవుకగా బడా కార్పొరేట్ శక్తులకు బీజేపీ పాలనలో మోడీ అమ్ముతున్నాడని, ప్రభుత్వ రంగం మొత్తం ప్రైవేటుపరం చేయడం ద్వారా దళిత గిరిజన బలహీనవర్గాలకు క్రమంగా రిజర్వేషన్లు దూరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. సామాజిక న్యాయాన్ని సమాధి చేసి మనువాద రాజ్యాంగం అమలుకు మోడీ సిద్ధపడ్డాడన్నారు. దేశంలో 2014గణాంకాల ప్రకారం 40వేల 172 దాడుల ఘటన జరిగితే అవి 2021 నాటికి 50 వేల900 లకు పెరిగాయని అన్నారు. దేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్లో బీజేపీ అధికారంలోఉన్న రాష్ట్రంలో దళిత యువతి మనిషా వాల్మీకి గ్యాంగ్ రేపుకు గురైందని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ బీసీ కుల గణన ఎందుకు చేపట్టలేదు అని ప్రశ్నించారు. మహత్మ జ్యోతిరావు పూలే పోరాట స్ఫూర్తితో మతోన్మాద బీజేపీ నీ ఓడించాలని లౌకిక ప్రజాస్వామ్య శక్తులను గెలిపించాలని కోరారు. పూలే అంబేడ్కర్ స్ఫూర్తితో కులరహిత సమాజం కోసం తన తుది శ్వాస వరకు కృషి చేసిన మహనీయుల స్ఫూర్తితో కేంద్రంలోని మతోన్మాద మనువాద బీజేపీ దానికి మద్దతు ఇచ్చే పార్టీలను 2024 ఎన్నికల్లో ఓడించాలని తద్వారా రాజ్యాంగాన్ని రిజర్వేషన్లను బీసీ కులగణనను, ప్రభుత్వ రంగ సంస్థలను, సామాజిక న్యాయాన్ని మతసామరస్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎగమాంటి ఎల్లారెడ్డి, గురం అశోక్, ఐద్వ జిల్లా కార్యదర్శి జవ్వాజి విమలక్క, వ్యసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ముక్తికాంత అశోక్, కేవీపీఎస్ నాయకులు బాబు, శ్రీకాంత్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



రుద్రంగి: నివాళులర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ - రుద్రంగి :

మండల కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు సుంచు అనిల్ కుమార్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతి బాపులే 197వ జయంతి వేడుకలను స్థానిక ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి గుడిసె గంగరాజాం హాజరయ్యారు. పూలే చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఏనుగుందుల సతీష్,కోశాధికారి కాదాసు అనిల్,వేములవాడ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ కాదాసు మహేందర్, నాయకులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవకారుడు మహాత్మా జ్యోతిరావు పూలే
- యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్



సిరిసిల్ల రూరల్: కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్, తదితరులు

నవతెలంగాణ - సిరిసిల్ల రూరల్ :

స్వతంత్ర భారతాన గాంధీజీ మహాత్మా అయితే స్వతంత్ర భారతానికి ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడు జన నిరాజనాలు అందుకున్న సామాజిక కార్యకర్త మేధావి కుల వ్యతిరేక పోరాటం చేసిన సామాజిక విప్లవ యోధుడు జ్యోతిరావు పూలే అని టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్ అన్నారు. యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. విద్య లేనిది అభివృద్ధి లేదని నమ్మి బడుగు బలహీన వర్గాలకు విద్య అందించడానికి పాఠశాల ఏర్పాటు చేసిన గొప్ప సామాజిక విప్లవకారుడు మహత్మ జ్యోతిరావు పూలేనన్నారు. నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మా జ్యోతిబాపూలే తన గురువు అని చెప్పడం వల్ల జ్యోతిబాపూలే భారతీయ సమాజాన్ని ఎంతగా ప్రభావితం చేశాడో మనం అర్థం చేసుకోవచ్చన్నారు. ఆయన ఆశయ సాధనకు నేటితరం కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గుండమనేని మహేందర్ రావు, ఉపాధ్యక్షులు అంబటి రమేష్, పరకాల రవీందర్, కార్యదర్శులు పాముల స్వామి గౌడ్, కొత్వాల్ ప్రవీణ్, కోలాటం మల్లేశం, శ్రీనివాస్, భూమేష్, ప్రతాప్, హరిప్రసాద్, శ్రీనివాస్, మహేష్, రవీందర్, శ్రీపతి, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పెద్దపల్లి
శుక్రవారం | ఏప్రిల్ 12, 2024 | www.navatelangana.com

పెద్ద కాలువల్లో పూడిక తీత


కాలువలో పూడిక తీయిస్తున్న అధికారులు

నవతెలంగాణ-గోదావరిఖని:
రానున్న వర్షాకాలంలో నీళ్లు నిలిచిపోకుండా సాఫీగా ప్రవహించడానికి వీలుగా పెద్ద కాలువల్లో పూడిక తీత కార్యక్రమానికి రామగుండం నగర పాలక సంస్థ శ్రీకారం చుట్టింది. నగర కమీషనర్ సిహెచ్ శ్రీకాంత్ ఆదేశాల మేరకు పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో గురువారం మల్లికార్జున్ నగర్‌లో పెద్ద మురుగు నీటి కాలువలో నగర పాలక సంస్థ మినీ బ్యాక్ హెూ లోడర్ యంత్రంతో పూడిక తొలగింపు పనులు చేపట్టారు. తొలగించిన పూడికను ట్రాక్టర్‌లతో తరలిస్తున్నారు. వర్షాలు ప్రారంభమయ్యేలోపు నగరంలోని పెద్ద కాలువన్నిటిలో పూడిక తొలగింపు పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళికతో ముందుకెళుతున్నట్లు కమిషనర్ తెలిపారు.

దళిత బలహీన వర్గాలకు మార్గదర్శి మహాత్మాజ్యోతి రావు పూలే

▶ రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ▶ ఘనంగా మహాత్మా జ్యోతి రావు197వ జయంతి వేడుకలు


నివాళి అర్పిస్తున్న రామగుండం ఎమ్మెల్యే

నవతెలంగాణ-గోదావరిఖని:
దళిత బలహీన వర్గాలకు మార్గదర్శి మహాత్మజ్యోతి రావు పూలే రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. మహాత్మజ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో గోదావరిఖని రాజేష్ థియేటర్ వద్ద గల జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్ మహాత్మ జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ దళిత బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, మహాత్మ జ్యోతిరావు పూలే ఆశయాల కనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే, వారి సతీమణి సావిత్రిబాయి పూలే నిరంతరం బడుగు బలహీన వర్గాల కోసం శ్రమించారని వారి త్యాగం మహెూన్నతమైనదన్నారు. దళిత బలహీన వర్గాల హక్కుల సాధనలో అహర్నిశలు శ్రమించిన మహాత్మ జ్యోతిరావు పూలేను ప్రజలందరూ ఆదర్శంగా తీసుకోవాలని నేషనల్ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్ అన్నారు. అట్టడుగు అణగారిన వర్గాల సమాజాన్ని మహాత్మ జ్యోతిరావు పూలే వారి సతీమణి సావిత్రి బాయి పూలే చైతన్యవంతులు చేశారని అన్నారు. కుల వివక్ష అట్టడుగుతున్న సమాజంలో దేనికి వెనుకంజ వేయకుండా ఈ సమాజ మార్పులో తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువు నేర్పించి పాఠశాలలు నెలకొల్పి అణగారిన వర్గాలకు చదువు నేర్పించిన త్యాగధనుడు మహాత్మ జ్యోతిరావు పూలే అన్నారు. క్రమశిక్షణతో జాతి ఉద్ధరణకు కషి చేసిన వారి సేవలు చిరస్మరణీయమన్నారు. వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవలసిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే చేసిన పోరాటాల ఫలితంగానే ఈరోజు భారతదేశంలో దళిత బహుజనులలో చైతన్యం కలిగిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అన్ని వర్గాల ప్రజలు పూలే ఆశలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. అనంతరం జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వద్దేపల్లి రామచందర్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కన్వీనర్ బూడిద మహేందర్ అధ్యక్షతన జరిగిన, ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలువ లింగ స్వామి, పాతపల్లి ఎల్లయ్య,తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్, చైర్మన్ నాతరి రాయమల్లు, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, కొంకటి సిద్ధార్థ, దొమ్మటి శేఖర్, మిడిదొడ్డి దేవి ప్రసాద్, పెద్దల్లి రామస్వామి, ఉప్పులేటి పవన్ కుమార్, లింగస్వామి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.మహాత్మా జ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని గురువారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నగర కమిషనర్ సిహెచ్.శ్రీకాంత్ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్ రావు, సూపరింటెండెంట్ మనోహర్, సీనియర్ అసిస్టెంట్ పబ్బాల శ్రీనివాస్, ఆర్ఐ శంకర్ రావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. అసమానతలపై ఆధిపత్యవాదంపై పోరాటం చేసిన యోధుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని కవి రచయిత ఏలేశ్వరం వెంకటేశ్ అన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ్ రాజు, డాక్టర్ నారాయణ, రమేష్, అందె సదానందం, దామెర శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముత్తారం:
మహాత్మజ్యోతి రావు పూలే ఆశయాలను కొనసాగిద్దామని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య అన్నారు. ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతి


ముత్తారంలో

రావు పూలే 197వ జయంతి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి రావు పూలే చిత్ర పటానికకి వారు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో జన్మించిన మహాత్మ జ్యోతిరావు పూలే కుల వ్యతిరేక సంఘ సంస్కర్తగా అంటరానితనము, కుల వ్యవస్థ నిర్మూలన, మహిళలు, అణగారిన కులాలు, పేద ప్రజలకు విద్యను అందించడంలో ఆయన చేసిన కషితో ఎంతోమంది జీవితాల్లో సంతోషాన్ని నింపిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లం కుమారస్వామి, అనుమ రామస్వామి, ఆకోజు అశోక్ తదితరులున్నారు.

నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జెండా చౌరస్తాలో బీసీ సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య, పెద్దపల్లి మున్సిపల్ 18వ వార్డు కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. పూలమాల, పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ..బహుజనుల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిబా పూలే గొప్ప సంఘసంస్కర్త అని అన్నారు. 1827 లో జన్మించిన ఆయన బాల్యంలోనే సమాజ సేవకు తన జీవితాన్ని కేటాయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొలిపాక నర్సయ్య కొలిపాక సంపత్, కొలిపాక చిరంజీవి, గౌడ సంఘం అధ్యక్షులు తూడూరి చంద్రమౌళి, పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలం కనగర్తి గ్రామంలో గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే సాంఘిక మార్పు


జూలపల్లిలో..

పెంపొందించడంలో చేసిన కృషిని గౌరవించడానికి జయంతి వేడుకలను ప్రతి సంవత్సరం ఏప్రిల్ 11న జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఆర్గనైజర్ తాళ్లపల్లి అంజయ్య, సీపీఐ మండల కార్యదర్శి కోడం స్వామి,పాల్గొన్నారు.

నవతెలంగాణ-మంథని
మహాత్మా జ్యోతిబాపూలే 197వ జయంతిని పురస్కరించుకొని మంథని పట్టణంలోని ఆయన విగ్రహానికి ప్రజా సంఘాల నాయకులు, బీఆర్ఎస్, బీఎస్పీ, కాంగ్రెస్,పార్టీల నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బెజ్జంకి డిగంబర్, సీపీఎం నాయకులు బూడిద గణేష్, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు పార్లమెంట్ అభ్యర్థి బూడిద తిరుపతి జ్యోతిరావు పూలే ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు.

నవ తెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండల కేంద్రంలో బీసీ యువజన సంఘం అధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. బాలరాజ్ పల్లె గ్రామంలో విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో బీసీ యువజన సంఘం మండల అధ్యక్షులు కోరెపు సంపత్, అబ్బాపూర్ ఎంపీటీసీ దండే వెంకటేష్, అమరగాని ప్రదీప్ కుమార్ గౌడ్, మానుమాండ్ల శ్రీనివాస్, పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సుల్తానాబాద్


సుల్తానాబాద్‌లో..

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మేధావి సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ అన్నారు. గురువారం జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడుకలను సుల్తానాబాద్ మున్సిపల్ కార్యాలయం ముందుగల డివైడర్ జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన స్థలం వద్ద జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన కమిటీ చైర్మన్ టి.కే. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్య లేనిదే ఏమి సాధించలేమని నిరక్షరాస్యత మూలంగా అన్ని అనర్థాలు ఏర్పడతాయి అన్న ఏకైక లక్ష్యంతో జ్యోతిరావు పూలే ఆయన సతీమణి సావిత్రిబాయి పూలే విద్యకు పునాదులు వేశారని సమాజంలో అట్టడుగు వర్గాలు చైతన్యం కావాలంటే అభివృద్ధి చెందాలంటే విద్య ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాంది పలికారన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతిరావు పూలే విగ్రహ ప్రతిష్టాపన నూతన కమిటీ సభ్యులు ఉపాధ్యక్షులు సంకెనపల్లి లక్ష్మణ్, మంద శ్రీనివాస్ గౌడ్, చిలుక రాజేశం, ప్రధాన కార్యదర్శి న్యాతరి శ్రీనివాస్, కార్యదర్శి మంతని రమేష్, సహాయ కార్యదర్శులు కన్నూరి ప్రభాకర్, హకీం, మేకల శ్రీకాంత్, కల్లేపల్లి దేవేందర్, మెరుగు యాదగిరి, కోశాధికారి బోయిన వినోద్, దాసోహం గోపికృష్ణ తో పాటు పాల్గొన్నారు.

జిల్లాలో ఘనంగా రంజాన్ వేడుకలు

▶ పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే, మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యే


మాట్లాడుతున్న మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

నవతెలంగాణ-గోదావరిఖని:
గోదావరిఖనిలో రంజాన్ పర్వదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఉదయాన్నే ముస్లీం సోదరులు నూతన వస్త్రాలు ధరించి మజీదులు, ఈద్గాల వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మత గురువులు రంజాన్ పండుగ విశిష్టతను వివరించారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గోదావరిఖని 5వ ఇంక్లైన్ వద్ద జరిగిన రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ముస్లీం సోదరులను ఆలింగనం చేసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈద్గా చుట్టుపక్కల గోడ నిర్మాణం చేయిస్తానని, అదేవిధంగా మైనార్టీ సోదరులకు శుభకార్యాలు జరిపించుకునేందుకు వీలుగా షాదిఖానా


ముత్తారంలో...

నిర్మాణం చేయిస్తామని అన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు,మైనారిటీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు. గోదావరిఖనిలో జరిగిన రంజాన్ పండుగ వేడుకల్లో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేశారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో తాను బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని, తనను ఆశీర్వదించాలని కోరారు. ఆయన వెంట రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్, నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ముత్తారం:
ముత్తారం మండలంలో రంజాన్ పర్వదిన వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం మండలంలోని ఆయా గ్రామాల్లోని ఈద్గాల వద్ద ముస్లీంలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మత పెద్దలు రంజాన్ విశిష్టతను వివరించారు. అడవీ శ్రీరాంపూర్ గ్రామంలో జరిగిన రంజాన్ వేడుకల్లో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ పాల్గొని ముస్లీం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు లక్కం ప్రభాకర్, బైరి రాజు తదితరులున్నారు.

నవతెలంగాణ-పెద్దపల్లి
పెద్దపల్లి జిల్లా కేంద్రంలో గురువారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ఈద్గా ఆవరణలో ముస్లీం సోదరులు రంజాన్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు.


పెద్దపల్లిలో..

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నెలరోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లీం సోదరులు తమ కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, భూషణవేన సురేష్ గౌడ్, సయ్యద్ మస్రత్, పెద్దపల్లి పట్టణ కౌన్సిలర్స్ భూతగడ్డ సంపత్, తూముల సుభాష్ రావు, మైనారిటీ మత పెద్దలు, ముస్లీం సోదరులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-ఓదెల
ఓదెల మండలంలోని కనగర్తి, పొత్కపల్లి, కొలనూరు,ఓదెల, గుంపుల గ్రామాల్లో గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులు మసీద్‌లలో ప్రత్యేక ప్రార్థనలు చేసి, ఘనంగా రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్,నాయకులు, ప్రజాప్రతినిధులు ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అలైబలై తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, మైనార్టీ నాయకులు, మత పెద్దలు,ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మంథని
మంథని మండలంతో పాటు మంథని పట్టణంలో ఈద్-ఉల్-ఫితర్ రంజాన్ వేడుకలను ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. రంజాన్ మాసం ప్రారంభం నుండి 30 రోజులపాటు ఉపావాస దీక్షనున్న ముస్లీం సోదరులు బుధవారం శవ్వాల్ నెలవంక కనిపించడంతో రంజాన్ వేడుకలను కుటుంబ సభ్యులతో అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఉదయాన్నే నూతన వస్త్రాలను ధరించి మంథని మండల పరిధిలోని కూచిరాజుపల్లి ఈద్గా వద్దకు ముస్లీం సోదరులు వెళ్లి నమాజ్ చేశారు. వేడుకల్లో మంథని పట్టణంతో పాటు గ్రామాల్లోని ముస్లీం సోదరులు పాల్గొన్నారు.


గోదావరిఖని 5వ ఇంక్లైన్‌లో రంజాన్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

సామాజిక సమస్యలపై పోరాడాలి

సీఐటీయూ అవగాహన సదస్సు


సదస్సులో మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-రామగుండం
కార్మికులు వారి వేతనాలు, హక్కుల కోసం పోరాడటంతో పాటు నేటి సమాజంలోని సామాజిక సమస్యలైన ఆర్థిక అసమానతలు, కుల వివక్షతలు, అంటరానితనం, మహిళా వివక్షత, మూఢనమ్మకాలు, తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థ, విద్యా, వైద్యం వంటి అంశాలపై దృష్టి కేంద్రీకరించి పనిచేయాలని సీఐటీయూ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు కామ్రేడ్ ఎన్ భిక్షపతి అన్నారు. సామాజిక న్యాయ ఉద్యమ వారోత్సవాల్లో భాగంగా గురువారం సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ కాలనీలో నిర్వహించిన "సామాజిక సమస్యలు సీఐటీయూ అవగాహన" అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద కార్పొరేట్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. రాజ్యాంగ హక్కులపై దాడి, ఎన్నికల బాండ్ల పేరిట బీజేపీ చేస్తున్న అవినీతి పై ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేసి ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలన్నారు. సీఐటీయూ ఎన్టీపీసీ రామగుండం ఏరియా కన్వీనర్ కామ్రేడ్ గీట్ల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సెమినార్‌లో జిల్లా కోశాధికారి కామ్రేడ్ రామాచారి, ఏరియా కో-కన్వీనర్ తుంగ పిండి మల్లేష్ సీఐటీయూ నాయకులు ఇ భూమయ్య, టి. రవీందర్, వి. శ్రీనివాసరెడ్డి, కనకయ్య, మహిపాల్‌రెడ్డి,పాల్గొన్నారు.

పాముకాటుతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామానికి చెందిన గుడేటి సంపత్ (38)పాముకాటుతో మృతి చెందాడు.గొర్ల మంద వద్ద నిద్రిస్తుండగా పాముకాటుకు గురైనట్లు, చికిత్స కోసం ఆసుపత్రికి క్రమంలో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గతంలో 2007లో ఆయన భార్య పురుగుల మందు తాగి మృతి చెందినట్లు చెప్పారు. వీరికి ఇద్దరు కుమార్తెలు,దీపిక,కీర్తి, తల్లిదండ్రులు మృతి చెందడంతో పిల్లలు అనాథలుగా మారారు.

అంతరించి పోతున్న ప్రాచీన కళలను కాపాడుకోవాలి

పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్


మాట్లాడుతున్న పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

నవతెలంగాణ-ముత్తారం:
అంతరించి పోతున్న ప్రాచీన కళలను కాపాడుకోవాలని పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్అన్నారు. ముత్తారం మండల కేంద్రంలో గ్రామస్థులు చిరుతల రామాయణం ప్రదర్శిస్తున్నారు. ఈ మేరకు బుధవారం జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ చిరుతల రామాయణ సీతారాముల పట్టాభిషేకంలో పాల్గొని ప్రదర్శన తిలకించారు. అనంతరం మాట్లాడుతూ పూర్వకాలంలో సినిమాలు, టీవీలు లేకముందు గ్రామీణులు అంతా రామాయణం, మహాభారతం నాటకాలు వేసి కళ్లకు కట్టినట్టుగా చూపించే వారని, సినిమాలు, టీవీలు, సెల్‌ఫోన్స్ రావడంతో ప్రజలంతా భారతీయ ప్రాచీన కళలను మరిచి పాశ్చాత్య పోకడలతో ముందుకు పోతున్నారన్నారు. మండలంలోని ప్రజలు గ్రామస్థులు అందరూ కలిసి ఈ ప్రాచీన నాగరికతలో భాగంగా రామాయణాన్ని ప్రదిర్శంచడం పట్ల అభినందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్‌రెడ్డి, మాజీఎంపీపీ అత్తె చంద్రమౌళి, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నూనె కుమార్, ఎంపీటీసీ రాగమల్ల పోచమ్మ మధూకర్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఓడేడు గ్రామశాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేష్, పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయంలోనే అవినీతి అక్రమాలు

కాంగ్రెస్ నాయకులు ఆయిలిప్రసాద్, శశిభూషన్ కాచే



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-మంథని
కాళేశ్వరం ప్రాజెక్టు మీద చేసిన దోపిడి అంతా త్వరలోనే బయటికి వస్తుందని, అక్రమాలకు పాల్పడిన వారందరికీ తగిన శిక్ష పడుతుందని, బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే అవినీతి అక్రమాలు జరిగాయని మంథని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్, కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ శశిభూషన్‌కాచే,ఎంపీపీ కొండ శంకర్, అన్నారు.గురువారంలో మంథనిలో ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తనపై కాంగ్రెస్ నాయకులు తప్పుడు ఆరోపణలు చేసి ప్రజలకు దూరం చేశారని,తాను అక్రమాలు చేస్తే ఎందుకు రుజువు చేయడం లేదని మాట్లాడరన్నారు. త్వరలో ఆయన చేసిన అవినీతి,అక్రమాలు బయటికి వస్తాయన్నారు. పుట్ట మధూకర్ అధికారంలో ఉన్న సమయంలో నియోజకవర్గంలో అనేక అవినీతి,అక్రమాలకు పాల్పడ్డారని,దాడులు చేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఉచిత కరెంట్, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం,గ్యాస్ సబ్సిడీ అమలుచేశామన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోలుశివ, ఓడ్నాల శ్రీనివాస్, మంథని సత్యం, కుర్దుల వెంకన్న, మంథని రాకేష్, ఎరుకల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సాగునీటిని విడుదల చేయాలి



నవతెలంగాణ-జూలపల్లి
జూలపల్లి మండల పరిధిలో గల వరి మొక్క జొన్న పంట సాగునీరు లేక దాదాపుగా 500 ఎకరాలకు పైగా పంట నష్టం వాటిల్లుతోందని ఆగ్రహంతో మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతి కచ్చే సమయానికి, నీరులేక రైతులు తీవ్ర ఇబ్బందితో బాధపడుతున్నారు.కోతకొచ్చే సమయానికి నీరు అందకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొనినీటిని వెంటనే డీ83, 86కెనాల్ ద్వారా నీటిని రెండు రోజులలో విడుదల చేయాలని లేని పక్షంలో రైతులు పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని పిలుపునిచ్చారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
శుక్రవారం ఏప్రిల్ 12, 2024 www.navatelangana.com

మహత్మ జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలి

కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వినోద్‌కుమార్



నవతెలంగాణ - భగత్‌నగర్

సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడి సమాజాన్ని మేల్కొలిపిన మహాత్మా జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని కరీంనగర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కరీంనగర్ కోతిరాంపూర్‌లో జ్యోతిరావు పూలే విగ్రహానికి బీసీ సంఘాల నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. తాను ఎంపీగా ఉన్న సమయంలోనే పార్లమెంట్‌లో జీరో అవర్‌లో జ్యోతిరావు పూలేకు భారతరత్న ఇవ్వాలని అడిగినట్టు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ సునీల్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి రూప్‌సింగ్, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, కార్పొరేటర్ ఐయిలెందర్ యాదవ్, లింగమూర్తి, ఆది మల్లేశం, రమేష్, సంపత్, కోటేశ్వర్, వేణు, రాజేందర్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు సాంబారి కొమురయ్య, మాదిగ రాజకీయ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు గాలిపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలేకు ఘన నివాళి



కరీంనగర్ రూరల్ : నివాళ్లర్పిస్తున్న కవులు, కళాకారులు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

మహాత్మా జ్యోతిరావు పూలేకు కరీంనగర్‌లో తెలంగాణ సాహితి సభ్యులు నివాళ్లర్పించారు. రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ శంకర్, కార్యవర్గ సభ్యులు చంటి, సదానందం, కొత్తూరు దేవదాస్, కిషోర్,అడ్వకేట్ బిరుదుల ప్రవీణ్, ఆడెపు రామ్ నారాయణ, ఎండి అలీ ఖాన్, అడ్డిక రాజశేఖర్‌రెడ్డి, సాహితీవేత్తలు పాల్గొన్నారు.



ఇల్లందకుంటలో..

నవతెలంగాణ - ఇల్లందకుంట

ఇల్లందకుంట మండలంలో బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలేకు ఘనంగా నివాళ్లర్పించారు. విద్యార్థి ఉద్యమ నాయకుడు అన్న ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ రామకృష్ణ, తోడేటి మధు, గౌకోటి రాజు, గడ్డి గోవర్ధన్, గుండారపు సాయి, పెద్ది కుమార్, బొమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



మానకొండూర్‌లో..

నవతెలంగాణ - మానకొండూర్

మండలంలోని పచ్చునూర్ గ్రామంలో ఆరేపల్లి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆంజనేయులు, కిషన్‌రెడ్డి, దాసారం సురేష్, కసిరెడ్డి జగ్గారెడ్డి, గోడిశాల కిరణ్, గోపు రాజిరెడ్డి, పిట్టల పోశాలు, కోమల్ల రాయలింగు పాల్గొన్నారు.

నవతెలంగాణ-కరీంనగర్

మహాత్మా జ్యోతిరావు పూలే విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ ఉపాధ్యక్షులు వర్య ఆకాష్ నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ శాతవాహన యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో యూనివర్సిటీ ఆవరణలో జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మలోత్ శివ, సందీప్, బొగేశ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ : విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సీపీఐ కార్యాలయంలో..

స్వతంత్ర భారతానికి వందేళ్ళ ముందే బడుగు బలహీన వర్గాలచే మహాత్ముడిగా జన నీరాజనాలు అందుకున్న గొప్ప సామాజిక కార్యకర్త, మేధావి, కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త జ్యోతిబాపూలే అని భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) కరీంనగర్ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి అన్నారు. నగరంలో గణేష్ నగర్‌లోని బద్ధం ఎల్లారెడ్డి భవన్‌లో ఆయన చిత్రపటానికి సీపీఐ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, బోనగిరి మహేందర్, బ్రాహ్మణపెల్లి యుగంధర్, బూడిద సదాశివ, నాయకులు న్యాలపట్లరాజు, కనకం నరేష్, వెంకటేష్, రాజు, సందీప్ రెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - హుజురాబాద్

పట్టణంలో జమ్మికుంట రోడ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రి దగ్గర ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఉప్పు శ్రీనివాస్ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు హాజరై పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఖాలిద్ హుస్సేన్, కొలుగూరి కిరణ్, మహేందర్‌గౌడ్, సందుపట్ల జనార్దన్, జలీల్, కాజీపేట శ్రీనివాస్, దశరథం, ఎర్ర రమేష్, బండారి సదానందం, తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండిలో..

నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కడారి గంగరాజు, ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి అరవింద్, కౌన్సిలర్ కొత్తూరి మహేష్, ఉద్యోగులు బత్తుల భూమయ్య, సముద్రాల అంజయ్య, సంబోజి రాజేశం, కళ్ళేపల్లి రత్నం, పెద్దెల్లి అనిల్ కుమార్, తోడేటి రత్నం, తోడేటి డేవిడ్, కల్లెపెల్లి కనుకయ్య, సిపెల్లి గంగయ్య, కొత్తూరి శ్రీనివాస్, శంకర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ - తిమ్మాపూర్



తిమ్మాపూర్ : నివాళ్లర్పిస్తున్న దళిత హక్కుల పోరాట సమితి నాయకులు

మండలంలోని రామకృష్ణ కాలనీలో దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయిన తిరుపతి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపెల్లి లక్ష్మణ్, నాయకులు మంద సుదర్శన్, గంగిపెల్లి శంకర్, బోయిని తిరుపతి, అలువాల అనీల్, అలువాల కుమార్, రమేష్, రాజు, నర్సయ్య పాల్గొన్నారు.



జమ్మికుంట : నివాళులర్పిస్తున్న వొడితల ప్రణవ్ బాబు

నవతెలంగాణ - జమ్మికుంట

మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ముందు తరాలకు తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్ బాబు అన్నారు. జమ్మికుంట గాంధీ చౌరస్తాలో పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు దేశిని కోటి , కౌన్సిలర్లు బొంగోని వీరన్న, ఎలగందుల స్వరూపశ్రీహరి, దేశిని రాధాసదానందం, పొన్నగంటి సారంగం, పొన్నగంటి రామ్మూర్తి, నాయకులు కసుబోసుల వెంకన్న, గూడెపు సారంగపాణి, ఎండి,సజ్జు, పర్లపెల్లి నాగరాజు, మైస మహేందర్, పాతకాల అనిల్ పాల్గొన్నారు.

జమ్మికుంటలో విద్యుత్ ఉద్యోగులు పూలే చిత్రపటానికి పూలమాలవసి ఘనంగా నివాళులర్పించారు. బీసీ ఉద్యోగ సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు దబ్బేట రవీందర్, విద్యుత్ బిసి సంఘం అధ్యక్షుడు కోడెపాక ఐలేష్, విద్యుత్ ఎస్సీ, ఎస్టీ హుజూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు మారపెల్లి సంజీవరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రౌత్ వేణుగోపాల్, విజ్జిగిరి అంజయ్య, పుల్లూరి సంపత్, దబ్బేట సంపత్, తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



నవతెలంగాణ - భగత్‌నగర్

కరీంనగర్ జిల్లా కోర్ట్ ప్రాంగణంలో మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పివి.రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మహాత్మా జ్యోతిబా పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధాన కార్యదర్శి బేతి మహేందర్, సీనియర్ న్యాయవాది కొరివి వేణుగోపాల్, బార్ అసోసియేషన్ కార్యదర్శి భీమాసాహెబ్, ఉపాధ్యక్షుడు రఘువీర్, గడ్డం లక్ష్మణ్, రాచకొండ ప్రభాకర్, పూరేళ్ల రాములు, కట్ట రమేష్, నిషాని రాంచంద్రం, జనగామ నర్సింగ్, జక్కనపల్లి గణేష్, ఆడెపు దినేష్, లైశెట్టి హరికృష్ణ పాల్గొన్నారు.

కరీంనగర్ జిల్లా కేంద్రంలో పూలే యునైటెడ్ ఫోరం జిల్లా కార్యాలయంలో గురువారం మహాత్మా జ్యోతిబా పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే యునైటెడ్ ఫోరం రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడారు. జిల్లా కన్వీనర్ వరాల శ్రీనివాస్, నాయకులు కలర్ సత్తన్న, గందె కల్పన, కర్రె పావని, పూదరి రాజేశ్వరి, సంతోషిని, రవీంద్ర చారి, కొత్త అనీల్ కుమార్, జీవికే కిషన్, కందుల చంద్రయ్యగౌడ్, తూల భాస్కర్‌రావు, శ్రీరాముల రమేష్, గర్శకుర్తి విద్యాసాగర్, రాగుల జయంత్ పాల్గొన్నారు.

మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కులవ్యవస్థపై ఉద్యమించాలి

కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరి కిషోర్



నివాళ్లర్పిస్తున్న నాయకులు

నవతెలంగాణ - హుజురాబాద్

మహాత్మా జ్యోతిరావు పూలే స్ఫూర్తితో కుల వ్యవస్థపై ఉద్యమించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వడ్లూరు కిషోర్ అన్నారు. పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం మహాత్మ జ్యోతిరావు పూలే జయంతోత్సవాన్ని నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. భారతదేశంలో అంటరానితనాన్ని, కులతత్వాన్ని రూపుమాపడానికి కంకణం కట్టుకొని చదువు ఒక్కటే మార్గమని తెలుసుకొని ఆయన చదువుకొని తన భార్య సావిత్రిబాయి పూలేకు చదువుచెప్పి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని తెలిపారు. 1849 సంవత్సరంలో మహిళలకు 72 పాఠశాలలను స్థాపించి విద్యను అందించినటువంటి మహాత్ముడు మహాత్మా జ్యోతిరావు పూలే అని చెప్పారు. 1873లో సత్యశోధక్ అనే సంస్థను స్థాపించి భారతదేశం మొత్తం బడుగు, బహుజన వర్గాలు చదువుకునేలా చేసి సామాజిక కుల వ్యవస్థపై పోరాడినటువంటి పూలేను ఆదర్శంగా తీసుకొని ఉద్యమించాలని అన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకుడు కదిరే రమేష్, కేవీపీఎస్ నాయకులు కొంగట చంద్రయ్య, రాచపల్లి శంకర్, మైస చేరాలు, రాచపల్లి లింగయ్య, చిరంజీవి, ప్రశాంత్, రవి, మహేష్, వెంకటేష్, రత్నాకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం ఉచిత విద్య, వైద్యం అందించాలి

కరీంనగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి చేరాల మానసరెడ్డి



నవతెలంగాణ - భగత్‌నగర్

ప్రభుత్వాలు విద్య, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా అందించాలని కరీంనగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి చేరాల మానసరెడ్డి అన్నారు. గురువారం నగరంలోని ప్రెస్‌భవన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటుచేసి ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాలలో అందిస్తున్న పథకాలను తెలంగాణలో కనీసం పరిచయం కూడా చేయకపోవడం బాధాకరమన్నారు. గౌరవెల్లి ప్రాజెక్టు తాను సందర్శించానని.. లోపాభూయిష్టంగా ఉందని ఆనాడే తాను గుర్తించినట్లు తెలిపారు. స్వతాహాగా తాను సివిల్ ఇంజనీర్ అయినందున ఈ లోపాలను గుర్తించాలని చెప్పారు. అప్పుడు తన మాటను ఎవరు పట్టించుకోలేదని ప్రస్తుతం ఆ లోపాల కారణంగానే ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలిపివేశారని అన్నారు. సమావేశంలో కన్నబోయిన వంశీ యాదవ్, పాలమారి మల్లేశం యాదవ్, బండారపు మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

వోపా చొప్పదండి నియోజకవర్గ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ - చొప్పదండి

మండల కేంద్రంలో వీణాదారి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో గురువారం చొప్పదండి నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ (వోపా) కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా సామనపల్లి శంకర స్వామి, ముఖ్య సలహాదారులుగా గాలిపెల్లి బ్రహ్మానందం, అధ్యక్షుడిగా పెద్దపెల్లి లక్ష్మణాచారి, ప్రధాన కార్యదర్శిగా తిప్పర్తి శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శిగా గోవులకొండ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా గాలిపెల్లి రమేష్, ముమ్మడి హరికృష్ణ, చిలుకూరి మహేష్, సహాయ కార్యదర్శిలుగా పులిచెర్ల ఆదిశేషాచారి, నర్సింగోజు ఆంజనేయులు, కోటగిరి శ్రీనివాస్, ఇనుగుర్తి మునీంద్రచార్యులు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా గోవులకొండ అనిల్, కార్యవర్గ సభ్యులుగా నాగభూషణం, నవీన్, మాధవాచారి, మహేష్, సత్యనారాయణ, బ్రహ్మానందం, శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, నరేష్ ఎన్నికయ్యారు.

సస్పెన్షన్ వెంటనే ఉపసంహరించుకోవాలి


టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు

నవతెలంగాణ - కరీంనగర్ రూరల్

ఎస్ఎస్సీ స్పాట్‌లో స్పెషలిస్ట్‌గా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్‌పై సస్పెన్షన్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మాడుగుల రాములు డిమాండ్ చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా టీపీటీఎఫ్ జిల్లా శాఖ పక్షాన పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ సెయింట్ జాన్ స్కూల్ కరీంనగర్ పదో తరగతి మూల్యాంకనం విధుల్లో భాగంగా బుధవారం స్పెషల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రాగంపేట చంద్రశేఖర్‌ను స్పాట్ విధులు, సర్వీస్ నుండి సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వెంటనే ఉపసంహరించుకోవాలని టీపీటీఎఫ్ పక్షాన డిమాండ్ చేశారు. ఫోన్లో మాట్లాడుతున్నాడు అనే నెపంతో అన్యాయంగా సస్పెండ్ చేశారని ఆరోపించారు. సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్‌రెడ్డి, రాగంపేట చంద్రశేఖర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బాలయ్య, జానకి, వి.బాలయ్య, కార్యదర్శి ఎన్.శ్రీనివాస్, ఆర్కల శ్రీనివాస్, కిషన్‌రావు, రాజనర్సు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ - హుజురాబాద్



ఇటీవల హుజురాబాద్ మండలం కందుగుల గ్రామానికి చెందిన ఎస్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ నేదురు తిరుపతి కుమార్తె నేదురు భువనమేధ మృతిచెందింది. అలాగే బీ.టెక్ చదువుతున్న అజయ్ ఫిట్స్‌తో మృతిచెందాడు. వారి కుటుంబాన్ని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ బాబు పరామర్శించారు.

ఇటీవల ప్రమాదవశాత్తు టిప్పర్ బోల్తాపడి బోర్నపల్లిలోని గంట వర్ష, అజయ్, సింధూజ మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రణవ్‌బాబు పరామర్శించారు.

కేశవపట్నంలో జపకోటి యజ్ఞం ప్రారంభం

నవతెలంగాణ - శంకరపట్నం



శంకరపట్నం మండల కేంద్రంలోని కేశవపట్నంలో బ్రహ్మ విద్యాశ్రమంలో రెండు రోజులపాటు నిర్వహించే శ్రీరామ తారక నామ మహామంత్ర జపకోటి యజ్ఞం గురువారం ప్రారంభించారు. పారిశ్రామికవేత్త, గ్రామ ఆంజనేయ స్వామి ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు తణుకు ఓంకారం, భవాని శంకర ఆలయం వ్యవస్థాపక అధ్యక్షుడు పొలడుగుల బాబన్నల ఆధ్వర్యంలో శ్రీ వ్యాసాశ్రమ వ్యాస పీఠాధిపతి పరిపూర్ణానందగిరి స్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమంలో భక్తులకు ఉదయం ఫలహారం, మధ్యాహ్నం భోజన సదుపాయం కల్పించినట్టు తెలిపారు.

డాక్టర్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

నవతెలంగాణ - హుజురాబాద్

క్లినికల్ కార్డియాలజీ ఫెలోషిప్ పూర్తి చేసిన హుజురాబాద్‌కు చెందిన డాక్టర్ పోతరాజు శ్రీనివాస్‌ను గురువారం హుజురాబాద్ పెరిక సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు మీస రమేష్, బండి రమేష్, అంకతి శ్రీనివాస్, ఆకుల వెంకటరాజం, భారత ప్రభాకర్, భారత రజనీకాంత్, ముక్కెర కనకయ్య, పోతరాజు వీరయ్య, ఉగ్గె పరమేశ్వర్, మీస తిరుమలేష్,



పోతరాజు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు



తిమ్మాపూర్ మండలంలో..

నవతెలంగాణ - తిమ్మాపూర్

రంజాన్ పర్వదిన వేడుకలు మండలంలోని ఈద్ గాల వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలకు మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

మన్నెంపల్లి గ్రామంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులకు కాంగ్రెస్ నాయకులు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదగోని లక్ష్మీనారాయణగౌడ్, గ్రామ అధ్యక్షుడు తూముల శ్రీనివాస్ నాయీ, మండల ఉపాధ్యక్షుడు పొట్ట శ్రీనివాస్ యాదవ్, మండల కార్యదర్శి గుంటి శ్రీనివాస్, సానగొండ ఐలయ్య, మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి.జాఫర్ పాల్గొన్నారు.



హుజురాబాద్‌లో..

నవతెలంగాణ - హుజురాబాద్

పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు ఆప్యాయంగా ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేస్తూ రంజాన్ వేడుకలను ఘనంగా చేసుకున్నారు. వొడితల ప్రణవ్ బాబు హాజరై ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



మానకొండూర్ : రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యనారాయణ

నవతెలంగాణ - మానకొండూర్

రంజాన్ పర్వదిన వేడుకలు మండలకేంద్రంలో ఈద్‌గా వద్ద ఘనంగా నిర్వహించారు. ముస్లింలు చిన్న పెద్ద తేడా లేకుండా నూతన వస్త్రాలు ధరించి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ శుభాకాంక్షలు తెలియజేశారు. మాజీ ఎమ్మెల్యే అరేపల్లి మోహన్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నందగిరి రవీంద్రాచారి, రామిడి తిరుపతి, ఇర్ఫాన్, పాషా, గౌస్‌ఖాన్, శంకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శంకరపట్నం మండలంలో

నవతెలంగాణ - శంకరపట్నం

మండలంలోని ముస్లింలు రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రం కేశవపట్నం గ్రామంలోని ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



జమ్మికుంట : బిజిగిరి షరీఫ్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

నవతెలంగాణ - జమ్మికుంట

జమ్మికుంట పట్టణంలోని ఈద్గాల వద్ద ముస్లిం సోదరులతో కలిసి రంజాన్ పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.

బిజిగిరి షరీఫ్‌లో

జమ్మికుంట పట్టణం, మండలంలోని బిజిగిర్ షరీఫ్ గ్రామంలో వేలాది పైగా ముస్లింలు గురువారం ఘనంగా రంజాన్ పండుగను జరుపుకున్నారు. ప్రత్యేక సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక ఈద్గాల వద్ద మత గురువులు మౌలానా మొహమ్మద్ నౌమాన్ హష్మీ చదివి వినిపించిన ఖురాన్‌లోని సూక్తులను అల్లాహ్ ఆదేశాలను ముస్లిం సోదరులు ఆలకించారు. బిజిగిరి షరీఫ్ గ్రామ కార్యదర్శి రాజేందర్ శాలువతో దర్గా కమిటీ సన్మానించింది. కార్యక్రమంలో ఈద్గా, దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్, కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్, కార్యదర్శి మహమ్మద్ జమాల్ అష్రఫ్, కోశాధికారి మొహమ్మద్ మహమూద్, సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయిముద్దీన్, సభ్యులు అహమ్మద్, లతీఫ్ హుస్సేన్ జలీల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - గన్నేరువరం

మండలంలో ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంతో పాటు మైలారం, గుండ్లపల్లి ఇతర గ్రామాల్లో మజీద్, ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలు పండుగ రోజు నూతన వస్త్రాలు ధరించి, ప్రత్యేక పాయసాలు చేసి ప్రజలకు పంపిణీ చేపట్టారు. కార్యక్రమంలో ఎండి.అజిమొద్దీన్, బురాన్, యండి రఫీ, అజ్జు, రసీ పాల్గొన్నారు.